

18వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





గురువారం 6 ఫిబ్రవరి 2025 పేజీలు 12


### ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై

## మాట నిలుపుకున్న ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించినందుకు డప్పులు కొట్టి కృతజ్ఞతలు తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.సామాజిక, ఆర్థిక, విద్యా,ఉపాధి,రాజకీయ,కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) సర్వేకు జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ నివేదికలోని కీలకమైన మూడు అంశాలకు మంత్రిమండలిలో ఆమోదించి, శాసనసభలో ప్రకటన చేసిన నేపథ్యంలో ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బీసీ,ఎస్సీ,ఓసి,ఎస్టీ,మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు పెద్దఎత్తున మిగతా 2లో

### భూదాన్, దేవాదాయ, అర్బన్ లాండ్ సీలింగ్ భూములను

## 118 జి.ఓ. ప్రకారం రెగ్యులరైజేషన్ చేయాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- వక్ఫ్ బోర్డు నిషేధిత జాబితా నుంచి పేదల ఇళ్లను మినహాయించాలి
- సీఎం రేవంత్ రెడ్డికి మల్కాజిగిరి సమస్యలు వివరించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భూదాన్ భూములు, దేవాదాయ శాఖ భూములు, అర్బన్ లాండ్ సీలింగ్ భూములను 118 జి.ఓ. ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన, ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని తన ఛాంబర్ లో కలిసి వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. మల్కాజిగిరి నియోజకవర్గ ంలో చాలా వరకు పేదలు నివాసం ఉ ంటున్న భూదాన్ భూములు, అర్బన్ లాండ్ సీలింగ్, దేవాదాయశాఖకు సంబంధించిన భూములే ఉన్నాయన్నారు. పేద ప్రజల పక్షాన సానుకూల ధోరణితో వ్యవహరించి వీటిని 118 జి.ఓ. ప్రకారం రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు. తద్వారా మల్కాజిగిరి మండల పరిధిలోని మిగతా 2లో

### బడ్జెట్‌లో తెలంగాణకు

# తీరని అన్యాయం

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మండిపడ్డారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు గుంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి, ఏఐటీ యూ, హెచ్ఎం డబ్ల్యూఎస్, సీఐటీయూ, ఐఎఫ్ టియు నాయకులు నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై వామ పక్ష కార్మిక సంఘాల నిరసన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మొదటి నుంచి కేంద్రం తెలంగాణ రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, ఈ బడ్జెట్ ద్వారా మరోసారి రుజువు చేసిందన్నారు. మోడీ ప్రభుత్వ బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చాలా అన్యాయం జరిగిందని అన్నారు. కార్మిక సంఘాలకు, నాయకులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంజ శ్రీనివాస్, గూడ ఐలయ్య గౌడ్, సిపిఎం లక్ష్మణ్, సీపీఐ ఉపమహేశ్వర్ రావు, క్రిష్ణ గౌడ్, జంగిర్, ఆంజనేయులు, సతీష్ బాబు, నాగరాజు, జనార్ధన్, జ్యోతి, లలిత, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:అనారోగ్య సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.సనత్ నగర్,అమీర్ పేట డివిజనులకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు రూ.4.20లక్షలు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ పత్రాలను ఆయన బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక కారణాల వల్ల చాలా మంది నాణ్యమైన వైద్యం పొందలేరన్నారు. దాని వల్ల మానసిక సంఘర్షణ భరిస్తారన్నారు.అటువంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని సూచించారు.తనవంతుగా మిగతా 2లో

# నీ యాది మరువలేము...నీ సేవలు మరిచిపోము

## జలమండలి ఉద్యోగి అకాల మరణానికి చలించిన మధురానగర్ వాసులు
## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం చేసి మానవత్వం చాటిన కాలనీ సంక్షేమ సమితి





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఇంతకాలం తమకు సేవలందిస్తూ అకస్మాత్తుగా అసువులు బాసిన ఓ ఉద్యోగిని ఆ కాలనీ వాసులు తలచుకొని బాధపడ్డారు. ఆయన తమ కాలనీకి చేసిన సేవలను కొనియాడి ఘనంగా సంతాపం తెలిపారు. మృతుని పిల్లలకు ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. వివరాలలోకి వెళితే...వెంగళరావునగర్ డివిజన్ పరిధిలో దుబ్బాక జగదీశ్ కుమార్ (53) అనే జలమండలి ఉద్యోగి సుమారు మూడు దశాబ్దాలకు పైగా డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీలకు విశిష్ట సేవలందించారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ బాధ్యతగా విధులు చేపట్టేవారు. ఈ తరుణంలో 2020లో ఆయన భార్య అనారోగ్యంతో మరణించింది. ఇక తన ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుని చదివించుకుంటూ జగదీశ్ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించేవారు. కాగా గత నెల 8వ తేదీన జగదీశ్ అకస్మాత్తుగా మరణించడంతో తెలిసిన వారందరూ అవాక్కయ్యారు. జగదీశ్ మరణవార్త విన్న మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి వారు గతనెల 18న తమ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయనకు సంతాపం తెలిపి మృతుని పిల్లలకు ఏదైనా ఆర్థిక సాయం చేద్దామని తీర్మానించారు. ఈ క్రమంలో జగదీశ్ ఇంతకాలం చేసిన సేవలకు గుర్తింపుగా కాలనీ సంక్షేమ సమితి వారు 25 వేల రూపాయలు ఇవ్వగా, కాలనీ మాజీ అధ్యక్షులు, మాజీ ప్రధాన కార్యదర్శులు, సంస్థ కమిటీ సభ్యులు, కాలనీలోని కొందరు హాస్టళ్ల నిర్వాహకులు, ఇతర జీవిత సభ్యులు ఇలా అందరూ కలిసి మొత్తంగా లక్షా ఇరవై అయిదు వేల అయిదు వందల పది (రూ. 1,25,510 ) రూపాయలను జగదీశ్ పిల్లలకు బుధవారం అందించారు. ఈ మేరకు మధురానగర్ సంక్షేమ సమితి వారు కాలనీలోని శ్రీ సాగి రామకృష్ణం రాజు సామాజిక భవనంలో బుధవారం జగదీశ్ సంస్మరణ సభను నిర్వహించి తమ సంస్థ తరపున సంతాప సందేశంతోపాటు మృతుని పిల్లలను పిలిచి వారికి మధురా నగర్ సంక్షేమ సమితి అధ్యక్షులు ఎం.ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, కోశాధికారి సుగుణ, సంయుక్త కార్యదర్శి సి.హనుమంతరావు, బి-బ్లాకు ఆర్గనైసింగ్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్ తదితర సభ్యుల నేతృత్వంలో ఈ ఆర్థిక సాయం అందించారు. సమావేశంలో కే.కోటేశ్వరరావు, జేఎస్‌ఆర్ దాస్, ఆర్.సాంబ శివరావు, డి.నారాయణరాజు, డి.రమేశ్, ఎం.రమేశ్‌బాబు, కమ్మ ఆదినారాయణ, ఎన్.రామకృష్ణ, డి.నాగార్జునరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా సామ మహేందర్‌రెడ్డిని నియమించిన మాజీ మంత్రి పి. సబితారెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహేశ్వరం నియోజకవర్గం బి.ఆర్.ఎస్. పార్టీ కార్యదర్శిగా సామ మహేందర్‌రెడ్డికి మంగళవారం శ్రీనగర్‌కాలనీలోని మాజీ మంత్రి పి. సబితారెడ్డి స్వగృహంలో ప్రత్యేకంగా సామ మహేందర్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం గుడిమల్కాపూర్ మార్కెట్ బాలాజీనగర్ కాలనీ అధ్యక్షులు ఆడ్కి మల్లికార్జున్,ప్రధాన కార్యదర్శి సామ సురేందర్‌రెడ్డి, వెంకట్‌రావు,శ్రీనివాస్‌రెడ్డి, బి.ఆర్.ఎస్. సీనియర్ నేత కె.శ్రీధర్ సాగర్,వెంకటరమణ,మహేష్,సామ నరేందర్‌రెడ్డి, కార్వాన్‌కు చెందిన సోషల్ వర్కర్ మహ్మద్ పాష తోపాటు బాలాజీనగర్‌కాలనీకిచెందిన పలువురు ప్రతినిధులందరు సామ మహేందర్‌రెడ్డిని ప్రత్యేకంగాకల్పి శాలువాకప్పి,పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సామ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తాను రైతు కుటుంబానికి చెందిన వాడినని, మహేశ్వరం నియోజకవర్గంలో రైతులు ఏదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటంచేసి, రాష్ట్ర ప్రభుత్వంమీద తగిన వత్తిడి తీసుకువచ్చి, రైతులకు అండగా నిలుస్తానన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో స్థానిక ఏమ్మెల్యే పి. సబితారెడ్డిగారు చేస్తున్న అభివృద్ధి పనులన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రచారం చేస్తానని,ఏమ్మెల్యే పి. సబితారెడ్డిగారు స్థానిక ప్రజల్లో తిరుగులేని గొప్ప నాయకురాలిగా ఏదిగారని, ఆమె సహకారంతో తాను నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్.పార్టీ బలోపేతానికి, బి.ఆర్.ఎస్. పార్టీ హాయంలో చేపట్టిన సంక్షేమ పథకాలకు,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో ఏంతమేరకు వ్యత్యాసం ఉందో వాస్తవాలను ప్రజలకు వివరిస్తానన్నారు. తనను నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మాజీ మంత్రి పి. సబితారెడ్డిగారికి,బి.ఆర్.ఎస్.పార్టీ అధినేత కె.సి.ఆర్.గారికి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్.గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సామ మహేందర్‌రెడ్డి తెలిపారు.

# ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై మాట నిలుపుకున్న ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి :**పాల్గొన్ని సీఎం ఏ.రేవంత్ రెడ్డి మంత్రివర్గానికి శుభాకాంక్షలు,అభినందనలు,ధన్యవాదాలు తెలియజేశారు.రాహుల్ గాంధీ ,సోనియా గాంధీ ,మల్లికార్జున్ ఖర్గే ,కేసి వేణుగోపాల్ ,దిపాదాస్ మున్షీ ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు,కాంగ్రెస్ పార్టీ ఎవరికి వ్యతిరేకం కాదని పార్టీల అభిప్రాయాలు తీసుకున్నాకే ,బడుగు బలహీన వర్గాలు సామాజిక,రాజకీయ,ఉద్యోగాల్లో ఎదగాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు.ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని,మాట ఇచ్చి చేసి చూపే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని,అభివృాఎదే ప్రధాన లక్ష్యంగా,ప్రజలకు,మైనార్టీలకు,బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాం అని తెలిపారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే ద్వారా బడుగు బలహీన వర్గాలకు మెమెంతో మాకంతా అన్న విధంగా తెలంగాణ శాసనసభ కులగణన ఆమోదించించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు రాములు గౌడ్,బలింగ్ యాదగిరి గౌడ్,వీరేందర్ గౌడ్,కనకమామిడి నరందేర్ గౌడ్,శేఖర్ ముదిరాజ్,మన్నెపల్లి సాంబశివరావు,ఉరిటీ వెంకట్ రావు,పభ్రాకర్ రెడ్డి,కట్ల శేఖర్ రెడ్డి,వల్లవు సురేందర్,రాజేందర్ గౌడ్,పట్వారీ శశిధర్,గఫర్,విజయభాస్కర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు బాప్పక యాదగిరి,శ్యామ్,కృాఎష్ణ,శ్రీనివాస్ గౌడ్,జహంగీర్,యాదయ్య,రవి కుమార్,రామచందర్,యాలమంచి ఉదయ్ కిరణ్,సత్తి రెడ్డి,పద్మ రావు, నాయీమ్, రాజేష్, యాదగిరి, వెంకటేష్,హను మంతు,జవీద్,శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మణ్,భరత్,బాలరాజు ముదిరాజ్,సత్యనారాయణ యాదవ్,కృాఎష్ణ యాదవ్,అస్లాం,శివ గౌడ్,జగదీష్,నర్సింహ రాజు, జంగిర్,సురేష్ గౌడ్,కార్తిక్ గౌడ్,ఖాజా,గోపాల్ నాయక్,చంద్రమౌళి,శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్,ఆదిత్య ముదిరాజ్,మధు,వెంకటేష్ ముదిరాజ్,మహిళలు సునీత రెడ్డి,కల్పన ఏకాంత్ గౌడ్,లక్ష్మి,శిరీష సతుర్,జయ, శివాని,శాంత,సావిత్రి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

**మొదటి పేజీ తరువాయి :** సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. సనత్ నగర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ప్రాధాన్యమని స్పష్టం చేశారు.ఆర్థిక సహాయం మంజూరు చేయించినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మి,బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి,అమీర్ పేట డివిజన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నామన సంతోష్ మణి కుమార్, నాయకులు కూతురు నర్సింహ,గోపిలాల్ చౌహాన్,బలరాం,హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి కళ్యాణంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ సారెగూడెం 7వ వార్డులోని బీఆర్ఎస్ వార్డ్ అధ్యక్షులు సుదర్శన్ ముదిరాజ్ నివాసంలో బుధవారం మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం అలాగే సత్యనారాయణ స్వామి వ్రతం వైభవపేతంగా నిర్వహించారు. ఈ మహోత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ స్వామి వారి ఆశీస్సులతో మీ కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూదాన్, దేవాదాయ, అర్బన్ లాండ్ సీలింగ్ భూములను 118 జి.ఓ. ప్రకారం రెగ్యులరైజేషన్ చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**

సర్వే నెంబర్ 278 లోని 22 కాలనీల పేద ప్రజ లకు మేలు జరుగుతుందని తెలిపారు. ఇటీ వల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సింహా చలం దేవాదాయ భూముల్లో పేదలు నివాసముంటున్న స్థలాన్ని అక్కడున్న ప్రజలకు కేటా యించి, ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం దేవాదాయ శాఖకు మరో స్థలాన్ని ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని గౌతంనగర్ డివిజన్ జేఎల్ఎస్ నగర్ లో పేద ప్రజలు నివాసం ఉంటున్న దేవాదాయశాఖ భూమిని స్థానికంగా నివాసం ఉంటు న్న వారికి కేటాయించాలని ఆయన కోరారు. దీనికి బదులుగా మరో ప్రభుత్వ స్థలాన్ని దేవాదాయ శాఖకు ఇవ్వాలని సూచిం చారు. అలాగే మల్లిఖార్జున్ నగర్ లో యుఎల్ సీ స్థలాన్ని కూడా క్రమబద్దీకరణ చేయాలని ఆయన కోరారు. నేరేడ్ మె ట్ డివిజన్ లోని సర్వేనెంబర్ 278 లో రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఇటీవల వక్ఫ్ బోర్డు, మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు సర్వే నెంబర్లలో రిజర్వేషన్లను నిలిపి వేసిందని, ఆ నిషేధిత జాబితా నుండి పేద, మధ్యతరగతి కుటుంబాలు నివసిస్తున్న బస్తీలు, కాలనీలను తొలగించాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డిని కోరారు


# రైతు వ్యతిరేక విధానాలను రద్దు చేయాలి

## రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్




కాప్రా,మేజర్ న్యూస్..కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక,రైతాంగ వ్యతిరేక విధానాలను రద్దు చేయాలని సిఐటీయు రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ పేర్కోన్నారు. కేంద్ర కార్మిక సంఘాల పిలువు మేరకు బుధవారం ఈసీఐఎల్ కమలానగర్ సిఐటీయు కార్యాలయం నుండి ఈసీఐఎల్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీలో ఆయన పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శంకర్ రావు,టీయుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్,ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షులు శివబాబు,సిఐటీయు మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు,ఉపాధ్యక్షులు గణేష్,బివి సత్యనారాయణ,కోశాధికారి ఉన్నికృాఎష్ణ,నాయకులు లక్ష్మీనారాయణ,జిల్లా ఆశ వర్కర్స్ ప్రధాన కార్యదర్శి రేవతి కళ్యాణి,సిఐటియు నాయకులు మణికంత,వెంకటేష్,సంతోష్,కృాఎష్ణారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్న ఎంఆర్పీఎస్ : మందకృష్ణ మాదిగ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేయడాన్ని ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ స్వాగతించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కమిషన్ సమర్పించిన నివేదికను కూడా ఎంఆర్పీఎస్ స్వాగతిస్తోందని తెలిపారు. అయితే, వర్గీకరణ ప్రక్రియలో కొన్నీ లోపాలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం సరిచేయాలని డిమాండ్ చేశారు.

"మాదిగలకు 11% రిజర్వేషన్ రావాలి %-% 9% సరిపోదు"

59 ఎస్సీ కులాల్లో మాదిగల జనాభా ఎంత ఉందో, దాని ప్రకారమే వాటా కావాలని ఉషా మెహ్రా కమిషన్‌కు వినతిపత్రం ఇచ్చామని మందకృష్ణ మాదిగ తెలిపారు. "మాదిగలు 32 లక్షల మంది ఉంటే, మాలలు 15 లక్షల మంది మాత్రమే. అలాంటి పరిస్థితుల్లో మాలలకు 5% రిజర్వేషన్ ఇస్తూ మాదిగలను 9%కి కుదించడమేంటి?" అంటూ ప్రశ్నించారు. వాస్తవానికి మాదిగలకు 11% రిజర్వేషన్ రావాలని ఆయన డిమాండ్ చేశారు.

"వర్గీకరణ అడ్డుకుంటున్నది మాలలు"

వర్గీకరణ ప్రక్రియను మాలలు అడ్డుకుంటున్నారని మందకృష్ణ మాదిగ ఆరోపించారు. అభివృద్ధి చెందిన పంబాల కులాన్ని వెనకబడిన కులాల్లో చేర్చడం కుట్రపూరితమని పేర్కొన్నారు. "గంట చక్రపాణి తన కులస్థులను మాలల కులంలో కలిపేందుకు ప్రయత్నించారు. ఇది మాదిగల హక్కులను హరించే ప్రయత్నమే" అని అన్నారు.

"దామోదర్ రాజనర్సింహ మాదిగల హక్కులను కాపాడలేకపోతున్నారు"

దామోదర్ రాజనర్సింహ మాదిగల మంత్రిగా కొనసాగడాన్ని ఎంఆర్పీఎస్ వ్యతిరేకిస్తున్నట్లు మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. "మాదిగల హక్కులను కాపాడలేని నేత మాదిగల ప్రతినిధిగా కొనసాగడం సరికాదు. ఆయనను మంత్రివర్గం నుంచి తప్పించి, మాదిగల నుంచి ఇద్దరిని మంత్రులుగా చేర్చాలి" అని డిమాండ్ చేశారు.

"వర్గీకరణ ప్రక్రియలో కుట్ర దాగుంది"

ఈ వర్గీకరణ అశాస్త్రీయంగా ఉందని, దానిని సవరించాల్సిన అవసరం ఉందని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. "ప్రభుత్వం వెనకబడిన కులాలను మోసం చేస్తోంది. మాదిగలకు రావాల్సిన వాటా దక్కలేదు. ఈ ప్రక్రియ వెనుక వివేక్, దామోదర్ రాజనర్సింహ లాంటి వ్యక్తుల పాత్ర ఉంది" అని మండిపడ్డారు.

"లక్ష డప్పుల కార్యక్రమం వాయిదా"

ఈ నెల 7న జరగాల్సిన "లక్ష డప్పుల" కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. "ముఖ్యమంత్రి కావాలనే ఈ కార్యక్రమాన్ని అడ్డుకున్నారని సమాచారం ఉంది. అయితే, మేము ప్రభుత్వంతో ఘర్షణ కోరుకోవడం లేదు. అనుమతి కోసం మళ్లీ ప్రభుత్వాన్ని సంప్రదిస్తాం. త్వరలోనే కొత్త తేదీ ప్రకటిస్తాం" అని తెలిపారు."వర్గీకరణ రెండు లేదా నాలుగు గ్రూపులుగా చేయాలి"ప్రస్తుతం మూడుగా విభజించిన వర్గీకరణ సరైనది కాదని మందకృష్ణ మాదిగ అభిప్రాయపడ్డారు. "వర్గీకరణ చేస్తే రెండు గ్రూపులుగా చేయాలి. లేదా నాలుగు గ్రూపులుగా విభజించాలి. మూడో గ్రూపును సృష్టించి, కొంతమందికి అనుకూలంగా మార్చడాన్ని మేము వ్యతిరేకిస్తాం" అని తెలిపారు.మాదిగల హక్కుల కోసం ఎంఆర్పీఎస్ ఉద్యమాన్ని కొనసాగిస్తుందని మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. "ప్రభుత్వం వెంటనే తప్పులను సరిచేసి, మాదిగలకు న్యాయమైన వాటాను అందించాలి" అని డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశంలో మాజీ ఎం.పి. వెంకటేష్ నేత ,పృథ్వీ రాజ్ యాదవ్ ,పిట్ట శ్రీనివాస్ రెడ్డి, ఇస్మాయిల్, గోవింద్ నరేష్ మాదిగ , నరసింహ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాదు, బెంగళూరు, కొచ్చి వాసులకు మలేషియా టూరిజం ఆహ్వానం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మలేషియా టూరిజం 2025 ఫిబ్రవరి 3-7 మధ్య భారతదేశంలో తన ఇప్పటివరకు అతిపెద్ద టూరిజం రోడ్‌షోను (సేల్స్ మిషన్) ప్రారంభించనుంది. ఈ రోడ్‌షో హైదరాబాదు, బెంగళూరు, కొచ్చి వంటి ముఖ్యమైన నగరాలను సందర్శించనుంది, ఇందులో మలేషియాకు చెందిన 62 మంది సేల్స్ ప్రతినిధులు పాల్గొంటారు. సమావేశాలు, ప్రోత్సాహకాలు, సమావేశాలు, ప్రదర్శనలు (మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాంఫరెన్స్ మరియు ఎగ్జిబిషన్స్ - మైస్) విభాగంతో పాటు వివాహ పర్యటనలను ప్రోత్సహించడానికి, అలాగే సౌతిండియాలో సాంప్రదాయ విహారయాత్రను బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది. 2024లో, మలేషియా రికార్డు స్థాయిలో 10 లక్షల మంది భారతీయ పర్యాటకులను ఆహ్వానించింది, ఇందులో సౌతిండియా 50% పైగా భారతీయ సందర్శకులను అందించింది. సౌతిండియా మరియు మలేషియాల మధ్య బలమైన విమాన కనెక్షన్లు ఉన్నాయి, వారానికి 151 విమానాలు మరియు 26,686 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇటీవలి కాలంలో ఇండిగో ఎయిర్‌లైన్స్ చెన్నై, బెంగళూరుల నుండి పెనాంగ్, లాంకావికి కొత్త విమానాలను ప్రారంభించడం వల్ల హైదరాబాదు, బెంగళూరు, కొచ్చి నగరాల నుండి మలేషియా చేరుకోవడం మరింత సులభమైంది. ఈ రోడ్‌షోకు నాయకత్వం వహిస్తున్న టూరిజం మలేషియా డైరెక్టర్ జనరల్ దాతుక్ మనోహరన్ పెరియాసామి, ఈ సందర్భంగా మాట్లాడుతూ "భారతదేశం గత 20 ఏళ్లుగా మలేషియాకు కీలకమైన మార్కెట్. రాబోయే విజిట్ మలేషియా ఇయర్ 2026 (వియంవై 2026) కోసం మేము 16 లక్షల భారతీయ పర్యాటకులను లక్ష్యంగా పెట్టుకున్నాం. సౌతిండియా, బలమైన విమాన కనెక్షన్లతో, మలేషియాలో పర్యాటక పెరుగుదలకు కీలకం. వారానికి 151 విమానాలు, 26,686 సీట్లు, ఈ ప్రాంతం నుండి మలేషియాకు ఉన్న అధిక డిమాండ్‌ను సూచిస్తున్నాయి. ఈ మిషన్ మైస్, వివాహ పర్యటనలు మరియు విహారయాత్రల పరంగా మలేషియాను ప్రధాన గమ్యస్థానంగా ఉంచేందుకు గొప్ప అవకాశం" అని అన్నారు. మైస్ టూరిజం కోసం మలేషియాలో అత్యాధునిక సమావేశ కేంద్రాలు, లగ్జరీ హోటళ్లు, అంతర్జాతీయ స్థాయి వాణిజ్య సమావేశాలు, ప్రదర్శనలకు




అనువైన సేవలు ఉన్నాయి. ఆధునిక మౌలిక సదుపాయాలు, సమర్థవంతమైన కనెక్షన్లతో, మలేషియా కార్పొరేట్ ప్రోత్సాహకాలు, సమావేశాలు, ప్రదర్శనల కోసం ప్రాధాన్యత గల గమ్యస్థానంగా ఎదుగుతోంది.

వివాహ పర్యాటకం విభాగంలో కూడా మలేషియా శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. భారతీయ జంటలు తమ డ్రీమ్ వెడ్డింగ్ కోసం మలేషియాను ఎంచుకుంటున్నారు. సముద్రతీర వివాహ వేడుకల నుంచి లగ్జరీ హోటల్ రిసెప్షన్ల వరకు, మలేషియా అద్భుతమైన గమ్యస్థానాలు, ప్రీమియం సేవల ద్వారా అపూర్వమైన వివాహ అనుభవాన్ని అందిస్తోంది. టూరిజం మలేషియా చెన్నై కొత్త డైరెక్టర్ మ్స. హిషాముద్దిన్ ముస్తఫా వ్యాఖ్యానిస్తూ, "హైదరాబాదు, బెంగళూరు, కొచ్చి నగరాలు మాకు చాలా ప్రాముఖ్యత కలిగిన మార్కెట్లు. వారానికి 84 విమానాలు, 12,395 సీట్లు అందుబాటులో ఉండడం మలేషియాను భారతీయ పర్యాటకులకు మరింత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చింది. మైస్, వివాహ పర్యటనలు, కుటుంబ విహారయాత్రలు %-% మలేషియాలో ప్రతి ఒక్కరికీ ఏదో ఉంది. విజిట్ మలేషియా ఇయర్ 2026ను దృష్టిలో ఉంచుకుని, మేము మలేషియాలో కొత్త గమ్యస్థానాలు, సంస్కృతిపరమైన అనుభవాలు, ప్రపంచ స్థాయి వేదికలను ప్రదర్శించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం" అని అన్నారు.

# దేవ్ ఐటీ లిమిటెడ్‌కు అమెరికా నుండి రెండు సైబర్ సెక్యూరిటీ కాంట్రాక్టులు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: గ్లోబల్ ఐటీ కంపెనీ దేవ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లిమిటెడ్ (:ౖా , : 543462) అమెరికా ఆధారిత ఎంటర్ప్రైజ్ క్లయింట్ నుండి ౖా 250,000 (ఛ2 కోట్లు) విలువైన రెండు సైబర్ సెక్యూరిటీ కాంట్రాక్టులనుగెలుచుకుంది. ఈ ఒప్పందాల ప్రకారం, దేవ్ కంపెనీ , , ౖా కంప్లైయన్స్ గైడెన్స్, 247 మేనేజ్డ్ సేవలు అందించనుంది. కార్టెక్స్, అజూర్ సెంటినెల్వంటి ఆధునిక భద్రతా టూల్స్తో నిరంతర ముప్పు పర్యవేక్షణను చేపట్టనుంది. సంస్థ వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్ శ్రీ ప్రణవ్ పాండ్యా మాట్లాడుతూ, ఈ ఒప్పందాలు మా నాణ్యతా సేవల పట్ల ఉన్న క్లయింట్ల విశ్వాసాన్ని సూచిస్తున్నాయి. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలను అన్వేషించడానికి మేము సంతోషంగా ఉన్నాము అని తెలిపారు. అంతేకాక, దేవ్ ఐటీ తన స్థాపన దినోత్సవం సందర్భంగా అమెరికా హెల్త్కేర్ క్లయింట్ కోసం 2,300 నివేదికలను పవర్ కి మైగ్రేట్ చేసే ప్రధాన ప్రాజెక్ట్ను ప్రారంభించిందని ప్రకటించింది.

# ఒడిశా టూరిజం రోడ్‌షో హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహణ

## పర్యాటక రంగ అభివృద్ధికి ఒడిశా ముందంజ ఉప ముఖ్యమంత్రి ప్రవతి పరిడా




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : భారతదేశ పర్యాటక రంగంలో ఒడిశా కీలక పాత్ర పోషిస్తోందని ఒడిశా ఉప ముఖ్యమంత్రి ప్రవతి పరిడా పేర్కొన్నారు. ఒడిశా పర్యాటక శాఖ మరియు ఫిక్కీ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ తాజ్ కృష్ణ హోటల్‌లో ఒడిశా టూరిజం రోడ్‌షో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, పెట్టుబడి అవకాశాలపై చర్చలు జరిగాయి. ఒడిశా సాంస్కృతిక వైభవం, సహజసిద్ధమైన బీచ్‌లు, చారిత్రక ప్రదేశాలు, వెల్‌నెస్ టూరిజం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఈవెంట్‌లో భాగంగా 40కి పైగా ట్రావెల్ ఆపరేటర్లు, పెట్టుబడిదారులు పాల్గొని బీ2బీ సమావేశాలు నిర్వహించారు. వెల్‌నెస్ టూరిజం, హోటల్ అభివృద్ధి, గ్లాంపింగ్ ఫెస్టివల్స్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు ఒడిశా ఆసక్తి చూపిస్తోంది.

## కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి చేపూరి శంకర్ శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని సామాజిక కార్యకర్తల చేపూరి శంకర్ కలసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పోరేటర్‌కు పుష్పగుచ్చాలు అంజేసి శాలువాతో సత్కరించారు. నిరంతరం ప్రజల మద్యలో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న కార్పోరేటర్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరిన్ని సేవలు అందజేయాలని శంకర్ ఆకాంక్షించారు.

# రక్తదానం చేయడం అంటే మరొకరికి ప్రాణదానం చేయడమే

## గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రక్తాన్ని కృతిమంగా సృష్టించలేమని, అందుకే రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేయడం అంటే మరొకరికి ప్రాణదానం చేయడమేనని గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు అన్నారు. బుధవారం ఆయుష్ బ్లడ్ బ్యాంక్ హైదరాబాద్ శాఖ వారి ఆధ్వర్యంలో కూకట్ పల్లి సిద్ధార్థ డిగ్రీ అండ్ పీ.జీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని సిద్ధార్థ డిగ్రీ అండ్ పీ.జీ విద్యాసంస్థల చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం, విద్యాదానం చేయాలన్నా ప్రాణమున్నంత వరకే మనిషికే చేస్తామన్నారు. అలాంటి ప్రాణాలనే నిలబెట్టే మహత్తర దానం రక్తదానమని అన్నారు. రక్తదానం సేవ మాత్రమే కాదు ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలని సూచించారు.

# 7న తలపెట్టిన లక్ష డప్పులు వెయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## టిపివైఎస్ రాష్ట్ర చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూతాడి శ్రీనివాస్







జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసీడీలుగావర్గీకరించాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని కోరుతూ ఈనెల 7వ తేదిన తలపెట్టిన లక్ష డప్పులు వెయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని టిపివైఎస్ రాష్ట్ర చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూతాడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమంలో భాగంగా బుదవారం జవహర్‌నగర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్, జవహర్‌నగర్ అధ్యక్షులు కొయ్యడ వెంకటేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపివైఎస్ రాష్ట్ర చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూతాడి శ్రీనివాస్, మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్, మాజీ కార్పోరేటర్లు పానుగంటి బాబు, జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గోని ప్రారంభించారు. బాలాజీనగర్ ఫైరింగ్ రేంజ్ ప్రభుత్వ పాఠశాల నుంచి డప్పులను చేతబూని చప్పుల్లతో ప్రారంభమైన ర్యాలీ ఎమ్మార్పీఎస్ జెండాల నీడ లో నినాదాలు చేస్తూ శ్రీరాంనగర్ కాలనీ, మార్కెట్ రోడ్ ప్రధాన రహదారి గుండా భారీ ర్యాలీ చేపట్టారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ...ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని శాంతియుతంగా పోరాటం చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఉమ్మడి రిజర్వేషన్ ఫలాలను జనాభ తక్కువ శాతం ఉన్న ఒక వర్గం వారే లబ్ధి పొందుతూ వస్తున్నారని పేర్కోన్నారు. ఈరిజర్వేషన్లు మాల, మాదిగల పంచాయతీ కాదని 59 ఉప కులాలకు సంబంధించిందని తెలిపారు. ఈకార్యక్రమంలో చైతన్య మహిళా సంఘం వ్యవస్థాపకురాలు ఆలరి సావిత్రివేణు, ప్రజాసంఘాల ప్రతినిధులు జాన్, కుమార్, నాయకులు శ్రీకాంత్, నర్సింగారావుముదిరాజ్, ఎల్లస్వామి, పర్శురాములు, వెంకటేష్, శ్రీనివాస్ తూటి, నరేష్, మల్లేష్, ఆనంద్, వివిధ పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా ప్రముఖ అంకాలజీ ప్రొఫెసర్లకు ద బెస్ట్ ఆంకాలజిస్ట్ అవార్డ్స్-2025 ప్రదానోత్సవ కార్యక్రమం



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః క్యాన్సర్ నిర్మూలించడమేకాకుండా వ్యాధి బారినపడిన వారిలో తగిన ఆత్మస్థయిర్యంను కల్పించవల్సిన అవసరం ఎంతో ఉందని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. సూర్య ధనంజయ్అన్నారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం కోఠి ఉమెన్స్ కాలేజీలోని దర్బార్ హాల్‌లో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేర్ ఆసుప6తి హైటెక్ సిటీ డైరెక్టర్ , అంకాలజిస్ట్ ప్రొ.డా. గీత నాగ మట్లాడుతూ భారతదేశంలో 40శాతం క్యాన్సర్ పోగాకును సేవించడంవల్లనే వస్తుందని, పొగాకులో 80రకాల క్యాన్సర్ కారకాలు ఉంటాయన్నారు. డా. బి. ఉమాకాంత్ గౌడ్ ప్రసంగిస్తూ తిన్నది అరగక పోవడం, గుండెల్లో మంట,రాత్రులు చెమట పట్టడం,గొంతు,ముక్కునుంచి రక్తం కారడం, దగ్గు వదలకుండా ఏక్కువ కాలం ఉండం, ఆహారం మింగడానికి ఇబ్బందులు పడడం,వాంతులో రక్తం కనిపించడం,మూత్ర విసర్జన చేయడానికి ఇబ్బందులన్ని క్యాన్సర్ లక్షణాలన్నారు. ఈ సమావేశంలో ప్రొ. డా. జోసఫ్ బెంజిమెన్,ప్రముఖ విద్యావేత్త డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డిలు కూడ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా. రాజ్‌నారాయణ్ ముదిరాజ్,సెక్రెటరి జనరల్ డా. కె.పి. హేమంత్ కుమార్‌లుకూడ స్వాగతం ఉపన్యాసంచేస్తూ గత 40 సంవత్సరాలుగా నిర్వరామంగా వ్యాధుల నిర్మూలనకై చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులచే ప్రత్యేకంగా ప్రముఖ ఆంకాలజిస్ట్ డా. గీతా నాగశ్రీ,ప్రొ. డా. బి. ఉమాకాంత్‌గౌడ్, ప్రొ. డా. జి. జోసఫ్ బెంజిమెన్‌లకు 2025 శాలువా,జ్ఞాపిక, పూలమాల ,సర్టిఫికేట్‌లను ముఖ్య అతిథిగా ప్రొ. సూర్య ధనంజయ్ చేతులమీదుగా అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. కృష్ణాజీరావు,డా. దేవేంద్ర,ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డి. యాదయ్య, ప్ర్యాఖ్యత వచన ప్రియా పాటిల్ ,జి.నవీన్‌కుమార్, బత్తుల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి కాంట్రాక్టర్స్‌కు పెండింగ్ బిల్లులకు మోక్షం కలిగించడంపట్ల బోర్డుకు కృతజ్ఞతలు-మహ్మద్ అలీ జాఫర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత ఏడాది ఏప్రిల్ నెలనుంచి జల మండలికి సంబంధించిన పనులు చేపట్టిన కాంట్రా క్టర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపుకు పూర్తి ఆమోదం తెలిపినందుకు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి, జలమండలి బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రె డ్డిలకు తమ అసోసియేషన్ తరపున జల మండలి భాగ్యనగర్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అలీ జాఫర్,ప్రధాన కార్యదర్శి ఏ.ప్రేమ్‌కుమార్,కోశా ధికారి వై. మురళిలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం వారు "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ తమ అసోసియేష న్‌లో కాంట్రా క్టర్లుగా వ్యవహారిస్తు న్నవారు పేద,మధ్యతరగతికి చెందినవారే అధికంగా ఉన్నారని, జలమండలి అధికారులు.కాంట్రాక్టర్ల పేరిట కేటాయిం చిన పనులను సకాలంలో పూర్తి చేయడంలో అప్పు,సప్పులుచేసి అధికారులు అప్పగించిన పనులను పూర్తి చేస్తుండేవారని వారు గుర్తుచేశారు. గత ఏడాది ఏప్రిల్ నెలనుంచి పెండింగ్ బిల్లులు రాకపోవడంతో చాలా మంది కాంట్రాక్టర్లు నిరాశతో కాలం గడిపేవారని ,ఏట్టకేలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రె డ్డిగారు, జలమండలి బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ ఆశోక్‌రెడ్డిలు వెంటనే స్పందించి, తమ కాంట్రాక్టర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులకు ఆమోదం తెలిపినందుకు వారందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు.

# 16న 'శ్రీఆకాంక్ష' 7 వార్షికోత్సవం

ముషీరాబాద్, మేజర్ న్యూస్:ఈనెల16న ఆదివారం ఉదయం 10గంటలకు శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్టు 7 వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాలకు చెందిన 5గురు ప్రతిభావంతులైన మహిళలను ఈ సందర్భంగా సత్కరించనున్నట్లు తెలిపారు. వారికి 'ధాత్రి'పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.సాంస్కృతిక పాత్రికే యులకు సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మీయంగా సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ సంబరాలు రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి క్యాంపు కార్యాలయం (మాసబ్‌ట్యాంక్)లో నిర్వహిస్తున్నామన్నారు. శ్రీశృంగేరి మఠంలో శ్రీలాస్య నృత్యాలయం అలకాపురి , శ్రీఆకాంక్ష సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 9న ఆదివారం సాయంత్రం 5గంటలకు భరతనాట్య నృత్యప్రదర్శన నిర్వహిస్తు న్నామన్నారు. ప్రముఖ నాట్యగురువు టి.విశాఖ ప్రకాశ్ శిష్యబృందంచే ఈ వేడుక ఉంటుందన్నారు. డా.సముద్రాల వేణుగోపాలాచారి (మాజీ కేంద్రమంత్రి), యువకళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ, పద్మజ విశ్వాస్ అధ్యక్షులు, తరంగిణి మ్యూజిక్ ,డాన్స్ అకాడమీ),న్యాయవాది కలగా పార్వతి -అతిథులుగా పాల్గొంటున్నారని పాలపర్తి తెలిపారు. బుర్రమోహనక్రిష్ణ వ్యాఖ్యానం,రఘుశ్రీ కన్వీనర్ 'ఆకాంక్ష' పాల్గొంటారని తెలిపారు.

## కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్‌ని కలిసిన విద్యార్థులు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అరుణాచల్ ప్రదేశ్, మిజోరాం నుంచి వచ్చిన ఏబీవీపీ విద్యార్థులు బుధవారం మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్ యాదవ్ ని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ..ప్రాంతం వేరైనా, మాట్లాడుకోవడానికి ఎన్నో భాషలు ఉన్నా, ఆహార పద్ధతులు ఎంతో వైవిధ్యంగా ఉన్న కానీ మన అందరి మూలాలు ఒక్కటేనన్నారు. ప్రాంతాన్ని బట్టి భాష, ఆహార్యం, ఆహారం, జీవన విధానం ఇలా భారతదేశంలోని అన్ని ప్రాంతాల్లో ఎంతో వైవిధ్యం ఉందని తెలిపారు. భిన్నత్వం లో ఏకత్వం అంటే ఇదేనని కార్పొరేటర్ అన్నారు.

## తన బిడ్డ పెండ్లికి రావాలని ఎమ్మెల్యే 'మర్రి'కి ఆహ్వానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారుడు , మౌలాలి డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నేత తోట నాగేష్ - లావణ్య దంపతుల ఏకైక కుమార్తె ప్రతిభ భారతి వివాహం, ఆకుల వరలక్ష్మి - రాములు పటేల్ ఏకైక కుమారుడు అర్జున్ పటేల్ తో ఈ నెల 10 వ తేదీన కాప్రా సాకేత్ టౌన్ షిప్ లోని వొర్ల లక్ష్మా రెడ్డి కన్వెన్షన్ లో జరగనుంది . తన బిడ్డ పెండ్లికి తప్పకుండా హజరు కావాలని కోరుతూ బుధవారం తోట నాగేష్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో కలిసి పెండ్లిపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, అమీనుద్దీన్, బుద్ధి నర్సింగ్ రావు, సంతోష్ నాయుడు, సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## సూర్య దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన నిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. నిమ్మ సత్యనారాయణ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః "సూర్య" దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను బుధవారం నిమ్స్ ఆసుపత్రిలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. నిమ్మ సత్యనారాయణ తన ఛాంబర్‌లో లాంఛనంగా సూర్య క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్య పత్రిక యాజమాన్యానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# క్రీడలతో ఆరోగ్యవంతులుగా ఉంటారు : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




ఎల్బీనగర్,మేజర్ న్యూస్ :విద్యార్థులు చిన్నప్పటినుండే క్రీడలను అలవాటు చేసుకుంటే జీవితాంతం ఆరోగ్యవంతులుగా ఉంటారని మాజీ మంత్రి ,మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారము సరూర్ నగర్ స్టేడియంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ మీట్ 2025 కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడలను పాఠశాల యాజమాన్యం ప్రోత్సహించాలని అన్నారు. ఇలాంటి క్రీడలను ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందని అన్నారు. ఈ పాఠశాలలో పలు పాఠశాల ల విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డ్రగ్ బ్యూరో డిఎస్పి సుబ్బరామిరెడ్డి, జిల్లా క్రీడా అధికారి వెంకటేశ్వరరావు, బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, జిల్లా ట్రెజరర్ శ్రీనివాసరావు, మీనే%శీ%దెర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ గౌడ్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సఫిల్ గూడ లేక్ గేట్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సఫిల్ గూడ చెరువు వద్ద సుమారు 10 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న గేట్, ఫెన్సింగ్ పనులను బుధవా రం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆకతాయిలు లోపలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాల ని సూచించారు. మహిళల టాయిలెట్స్ రిపేర్ పూర్తి చేయాలని, చెరువులో గుర్రపు డెక్క లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

షీ టాయిలెట్స్, ఫ్యాబ్రికేటెడ్ టాయిలెట్స్ అపరిశుభ్రతపై కార్పొరేటర్ ఆగ్రహం పలు చోట్ల నిరుపయోగంగా ఉన్న షీ టాయిలెట్స్, ఫ్యాబ్రికేటెడ్ టాయిలెట్స్ చూపించి వీటి నిర్వహణలో నిర్లక్ష్యంపై కార్పొరేటర్ శ్రవణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ చెత్త పేరుకు పోయి, దోమలు స్వైర విహారం చేస్తున్నా, మున్సిపల్ సిబ్బంది ఏం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఇకనైనా తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్, మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ రాజు



కు ఫోన్ చేసి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్,రమేష్, రవి,చైతన్య, రాజు తదితరులు పాల్గొన్నారు

# బిసి కుల సంఘాలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి



**గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు**

**అంబాల నారాయణ గౌడ్ విజ్ఞప్తి**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సమగ్ర కులగణన పైన వస్తున్న అనేక ఆరోపణల నివృత్తి కోసం బిసి డెడికేషన్ కమిటి బిసి కుల సంఘాలతో అఖిల పక్ష సమవేశం ఏర్పాటు చేయాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ డిమాండ్ చేసారు . ఒక సామాజిక వర్గం జనభా ఎక్కువ చూపించడం, బిసిల జనాభా తక్కువ చూపించినట్టు నివేదికపైన ఆరోపణల ఉన్నాయని అన్నారు. దీనిపై గ్రామ స్థాయి వరకు బిసి కులాలు ఆందోళన చెందుతున్నారని అ పేర్కొన్నారు.బిసిల జనాభా 46 శాతంగా చూపించిన కమిటి నివేదిక, ఏ కుల జనాభా ఎంతో లెక్కలు చూపవలసిన అవసరం ఉందని అన్నారు

తెలంగాణ మొత్తం జనాభాలో తండాలు, ఆదివాసిలు, ముస్లిం, దళిత, ఓసిల జనాభా మినహాయిస్తే ప్రతి ఊరిలో బిసి కులాల జనాభానే ఎక్కువ అన్నారు. ఏ ఊరిలో చూసిన 56 శాతం నుంచి 80 శాతం వరకు బిసిల జనాభానే ఉంటుందని చెప్పారు.అలాంటిది బిసిల జనాభా 46 శాతం నివేదిక రావడం పట్ల ,నివేదిక లో శాస్త్రియ లోపం ఉందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు.గతంలో సకల జనుల సర్వే లో 52శాతం బిసిల జనభా ఉంటే నేడు 46 శాతం రావడం పట్ల నివేదిక పైన నిరసనలు వ్యక్తం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సామాజిక అసామానతలకు, అసంతృప్తి కి దారి తీస్తున్నదని అన్నారు. వెంటనే డెడికేషన్ కమిటి కులాల వారిగా ఏ కుల జనాభా ఎంతో నివేదిక ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు.

# రైతులకు మహిళలకు, యువతకు బడ్జెట్ పెద్దపీట : మాధవరం కాంతారావు

## కూకట్‌పల్లిలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ జంక్షన్ నందు ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ బిజెపి ఇంఛార్జి శ్రీ మాధవరం కాంతారావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికసిత్ భారత్ లక్ష్యంగా.. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా 2025 విజనరి బడ్జెట్ ను రూ:50 లక్ష కోట్లతో అందించన భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రైతులకు మహిళలకు, యువతకు పెద్దపీట వేస్తూ బడ్జెట్ రూపొందించి ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిందని కొనియాడారు. వేతన జీవులకు రూపాయి 12 లక్షల వరకు రాయితీ అందించడం మధ్య తరగతి ప్రజల జీవితంలో విప్లవాత్మక మార్పు చేకూరుతుందని అన్నారు. అదేవిధంగా కిసాన్




క్రెడిట్ కార్డ్ పరిమితి రూ.5 లక్షలకు పెంచడం వల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇక కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపిందుంటూ ప్రతిపక్షాలు ఆరోపణలు ఆయన తీవ్రంగా ఖండించారు. కేంద్రబడ్జెట్‌లో రైల్వేకు సంబంధించి తెలంగాణకు రూ.5,337 కోట్లు కేటాయించడం వర్షం వ్యక్తం చేశారు. ఈ కేటాయింపులు యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రతీ ఏట కేటాయిం చినదాని కంటే 6 రెట్లు ఎక్కువని అన్నారు. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ భారత ప్రధాని నరేంద్ర మోదీ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యప్రకాష్ రావు , సూర్యారావు, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి , బిజెపి నాయకులు పద్మయ్య, కుమారస్వామి, సురేందర్ రెడ్డి, రఘురాం, గురుప్రసాద్, వినోద్ కుమార్ గౌడ్, భగవంత్ రెడ్డి, కిరణ్, శేఖర్, సూరిబాబు, వేణు గోపాల్, శ్రీను, మహిళా నాయకురాలు రవిసుధ, రేవతి, సులోచన, వరలక్ష్మి, లహరి తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకా నగర్ కాలనీలో ఓపెన్ జిమ్ ప్రారంభం





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ ను హైదరాబాద్ నగరంలో ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యమని కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని ద్వారకా నగర్ లో జిహెచ్ఎంసి నిధులు 10 లక్షల 50 వేల తో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు సంబంధిత అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు వ్యాయామం చేయాల్సిన పరిస్థితులు వచ్చాయని, వాటికి ఓపెన్ జిమ్ లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. చిన్న పిల్లలతో కలుపుకొని పెద్దవారి వరకు ఓపెన్ జిమ్ ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. డివిజన్లో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తేవాలన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన కృషి చేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడుతున్న కాలనీలకు రోడ్లు డ్రైనేజీలు విద్యుత్తు వంటి సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ,నరసింహారెడ్డి, దామోదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శేఖర్ గౌడ్, లక్ష్మయ్య, సత్యనారాయణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాని అస్థిరపరిచేందుకే బీఆర్ఎస్ అవాకులు చవాకులు

**- రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం "సై "అన్న నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణకు భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ మద్దతు ఇస్తుందా? లేదా? తెలపకుండా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అక్కసు తో వాక్ అవుట్ చేయడం దురదృష్టకరమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు, విష్ణుదాస్ వంశీ మాజీ యువజన కాంగ్రెస్, ప్రధాన కార్యదర్శి హుజురాబాద్ వారు విమర్శించారు. దళితులకు సంబంధించి రాబోయే కాలంలో ఆర్థిక, సామాజిక, విద్యా, రాజకీయపరంగా ఏం చేస్తే బాగుంటుందో కేటీఆర్ ఆలోచన చేస్తారని భావిస్తున్నామని, కానీ అలా చేస్తారని అనుకోవడంలేదని, అందుకు నిన్నటి సంఘటనే గుర్తు చేసిందని అన్నారు. పేద ప్రజలు బాగుపడడం ఇష్టం లేకనే శాసనసభను భారత రాష్ట్ర సమితి బహిష్కరించిందని ఆరోపించారు. వర్గీకరణతో పాటు కీలకమైన బీ.సీ. కులగణన పై చర్చ జరుగుతుంటే, శాసనసభకు రండి అని మా ముఖ్యమంత్రి చెప్పిన కేసీఆర్ రాకపోవడం దురదృష్టకరమని లక్ష పుస్తకాలు చదివిన మేధావి తన సూచనలు ఇస్తారని ఆశించిన రేవంత్ ప్రభుత్వానికి చుక్కెదురైందని ఈ నేపథ్యంలో ఆయన శాసనసభకు రాకుండా ఉంటేనే మంచిదని, ఎందుకంటే భారత రాష్ట్ర సమితికి పేదలు బాగుపడడం ఇష్టం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ వస్తే రాష్ట్రానికి దళితుడిని ముఖ్యమంత్రిగా చేస్తానని, బీసీలకు బీసీ బందు అమలు చేస్తానని రకరకాలుగా మోసం చేశారని, తమ నాయకులు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కుల గణన చేయడమే కాక ఎస్సీ వర్గీకరణకు కూడా కాంగ్రెస్ పార్టీ స్వాగతం చెప్పిందని అందుకు పూర్తి మంత్రివర్గానికి యావత్ రాష్ట్రం అభినందనలు తెలియజేస్తుందని శ్రీనివాసరావు, విష్ణుదాస్ వంశీ అన్నారు.

# విశ్వవిద్యాలయాలు కేంద్రం గుప్పిట్లోకి. రూపాయి ఇవ్వలేని యూజీసీ, యూనివర్సిటిలపై పెత్తనం ఏంటి : పిడీఎస్‌యూ



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : రాజ్యంగం ప్రకారం స్వయం పాలన లోన ఉన్న , విద్యా, యూనివర్సిటీలపై, రూపాయి ఇవ్వలేని, యు.జి.సి. రూపొందించిన ముసాయిదాను వ్యతిరేకించాలి. ఈ ముసాయిదా అమల్లోకి వస్తే విశ్వవిద్యాలయాలు అన్ని కేంద్రం గుప్పట్లోకి తీసుకోవడానికి కేంద్రం ఈ కొత్త ముసాయిదాను ప్రవేశపెట్టింది. ఇది ఫెడరల్ స్ఫూర్తిగా విరుద్ధం. రాష్ట్రాల హక్కులను కాలరాయడమే. నరేంద్ర మోడీ ప్రభుత్వం యూనివర్సిటీలలో ఆర్ఎస్ఎస్, బిజెపి భావజలాల వ్యక్తులను వీసీలుగా చేయడానికి తీవ్రమైన ప్రయత్నాలు చేస్తుంది.కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం 2020 ను రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో అమలు చేయడానికి ఇది ఒక ప్రయత్నం.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పేరుతో యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలన్నీ సెంట్రలైజేషన్ చేశారు. దీనిలో కూడా ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ కు సంబంధించిన విద్యార్థులను పెద్ద ఎత్తున రికట్ చేస్తున్నారనే అనుమానాలు ఉన్నాయి. బిజెపి మొదటినుండి అన్ని వ్యవస్థలను గుత్తాధిపత్యం లోకి తీసుకుంటుంది. ఒకపక్క వారికి సంబంధించిన విద్యార్థులను యూనివర్సిటీలల్లో నింపడం ఇంకో వైపు యూనివర్సిటీల అధికారాలన్నీ లాగేసుకోవడం ఆర్ఎస్ఎస్ చేస్తున్న కుట్రలో భాగంగానే జరుగుతున్నాయి.యుజిసి చేయాలనుకుంటున్న మార్పులు రాజ్యాంగ విరుద్ధమైనవి రాష్ట్రాల హక్కులను హరించడానికె కేంద్ర ప్రభుత్వం ముసాయిదా రూపొందించినట్లుగా ఉంది. ఇప్పటికే కేరళ,తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకించినాయి. యుజిసి ప్రతిపాదించిన ముసాయిదా అమల్లోకి వస్తే యూనివర్సిటీలలో చాలా మార్పులు వస్తాయి. ముఖ్యంగా ఉపకులాలపతు వీసీల నియమాకాలలో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండదు. ప్రస్తుత విధానం ప్రకారం వీసిలను నియమకాలకు తొలుత ప్రభుత్వం నుంచి ఒక్కరు నుంచి ఒక్కరూ యూజీసీ నుంచి మరొక్కరు సభ్యులుగా సెర్చ్ కమిటీలు ఏర్పాటు చేస్తారు. సెర్చ్ కమిటీ విసి ల పోస్టుల కోసం ఐదుగురి పేర్లతో జాబితాను ప్రభుత్వం గవర్నర్ ఆమోదానికి పంపిస్తుంది. గవర్నర్ ఆమోదం తర్వాత వీసీని నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేస్తారు. కానీ తాజా ముసాయిదా ప్రకారం వీసీ ల నియమకాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర ఉండదు. ఇక నుంచి విసీలుగా ఎవరిని నియమించాలనేది యు జి సి నిబంధనలను మార్చడం ద్వారా కేంద్ర చేతుల్లోకి వెళ్తుంది. ఇప్పుడు పద్ధతి ప్రకారం విసి ఈ పోస్టులకు అర్హత సాధించాలంటే కనీసం పదేళ్లు పాటు ప్రొఫెసర్ గా పనిచేసిన అనుభవం ఉండాలి. కానీ యూజీసీ ముసాయిదాలో ఈ నిబంధన తొలగించారు. వి సి పోస్టుల కోసం పారిశ్రామికవేత లతో పాటు మేధావులు, పరిశోధన ప్రతినిధులు పాలన అనుభవం ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. అంటే యూనివర్సిటీలలో చేయని వారు ప్రొఫెసర్లు కాని వారు ఎవరైనా విసి లుగా ఎంపికయ్యే అవకాశం ఉంటుంది. మరో ప్రధాన అంశం ప్రొఫెసర్ల నియమ కాలంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అసోసియేట్ ప్రొఫెసర్లు ప్రొఫెసర్ల నియమ కాలంలోనూ మార్పులు చేశారు. ప్రస్తుతం ఈ పోస్టులకు అర్హత సాధించాలంటే ఒకే సబ్జెక్టులో పీజీ పీహెచ్డీ చేసి ఉండాలి. తాజా ముసాయిదా ప్రకారం గ్రాడ్యుయేషన్ పీజీ లలో ఏ సబ్జెక్టు చదివినా పీహెచ్డీ చేసిన సబ్జెక్టుతో ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే విధంగా ఈ ముసాయిదాలో మార్పులు చేశారు. అలాగే కాంట్రాక్ట్ పద్ధతులో బోధన సిబ్బందిని గరిష్టంగా ఆరు నెలల కంటే ఎక్కువ కాలం నియామించకూడదని పేర్కొంది. నూతనంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యు జి సి ముసాయిదా యూనివర్సిటీ లపై కేంద్ర ప్రభుత్వ గుత్తాధిపత్యం కోసం తీసుకొచ్చినవి. దీని ద్వారా ఆర్ఎస్ఎస్ కు సంబంధించిన వ్యక్తులను వీసీలుగా నియమించే కుట్ర దాగి ఉంది. యూనివర్సిటీలన్నీ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే విద్యా కార్పొరేటీకరణతో పాటు కాషాయీకరణ మరింత చేస్తారు. దీని ద్వారా పేద విద్యార్థులకు విద్యా అందకుండా అవుతుంది. ఇప్పటికే అనేక యూనివర్సిటీలో బాణామతి, జ్యోతిష్యం లాంటి తిరోగమన శాస్త్రీయత లేని సబ్జెక్టు ను పెట్టారు. ఇలాంటివి రాబోయే రోజుల్లో అన్ని యూనివర్సిటీలకు పాకే ప్రమాదం ఉంది. దీని ద్వారా విద్యార్థులను వైజ్ఞానికంగా వెనక్కి కొట్టే ప్రమాదం ఉంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృావిద్ధి చెందిన దేశంగా భారతదేశ నేడు ప్రపంచ దేశాల సరసన ఉంది. దీని ద్వారా మళ్లీ దేశం తిరుగమనం వైపు ప్రయాణం చేస్తుంది.కాబట్టి దీన్ని విద్యావేత్తలు, విద్యార్థులు, విద్యార్థి సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. కేరళ, తమిళనాడు లాగానే తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ కొత్త యు జి సి ముసాయిదాను వ్యతిరేకించాలి.

# ఫిబ్రవరి 5న ప్రతి ఏటా విజయోత్సవ సంబరాలు జరువుతాం

## మాదిగ సంఘాల ఫ్రంట్ నేతల వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దశాబ్దాల మాదిగల వర్గీకరణ నెరవేరిన నేపథ్యంలో ప్రతిఏటా ఫిబ్రవరి 5న విజయోత్సవ వేడుకలు జరువుతామని మాదిగ సంఘాల ఫ్రంట్ (ఎం ఎస్ ఎఫ్) నేతలు వెల్లడించారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఎం ఎస్ ఎఫ్ నేతలతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇటుక రాజు మాదిగ , జన్ను కనకరాజు మాదిగ, సీనియర్ నాయకులు సంగీతం రాజలింగం మాదిగ, లాయర్ మల్లన్న మాదిగ లు మాట్లాడారు. 30 ఏళ్లుగా రిజర్వేషన్ల కోసం మాదిగలు అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఈ పోరాటంలో ఎందరో మాదిగలు అమరులయ్యారని గుర్తు చేశారు. లోకోర్ కమిటీ మొదలు నేటి షమీమ్ అక్తర్ కమిటీ వరకు మాదిగలకు అన్యాయం జరిగిందని తేల్చాయన్నారు. అసెంబ్లీలో చర్చ పెట్టి మాదిగలకు న్యాయం జరిగేలా చూసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తామంతా రుణపడి ఉంటామని అన్నారు. 17 లక్షల మాలలకు 5 శాతం, 32 లక్షల మాదిగలకు 9% కల్పించడం సమంజసం కాదన్నారు. ఈ తేడాలను సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాదిగల తరఫున పోరాడి కోర్టులో పిటిషన్ కొట్టి వేయించడంలో సఫలమయ్యారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ ,మాదిగ ఉప కులాలు అండగా నిలుస్తాయని తెలిపారు. అమరులకు ఈ విజయం అంకితం చేస్తున్నామని వెల్లడించారు. అన్ని నియోజకవర్గాల్లో వర్గీకరణ వేడుకలు విజయోత్సవ సభలను జరపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాదిగ అమరవీరులకు రెండు నిమిషాల మౌనాన్ని పాటించి, వారి త్యాగాలను కీర్తించారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల మాదిగ నేతలు చిట్టుపాక ప్రభాకర్, కొరివల్లి శ్రీనివాస్ మాదిగ, బాలరాజు మాదిగ, రమేష్ మాదిగ ,వెంకటస్వామి మాదిగ, రామస్వామి మాదిగ ,జంగయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట దేవస్థానానికి వీల్ చైర్లు వితరణగా అందించిన నాగులూరి సాయిబాబా

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, గ్రేటర్ హైదరాబాద్ టీపీసీసీ ఉపాధ్యక్షుడు నాగులూరి సాయిబాబాతో పాటు పద్మజా రేఖ, నరేష్ కుమార్ దంపతులు యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి వీల్‌చైర్లను వితరణగా అందించారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆరు అధునాతన వీల్ చైర్లను ఆలయ కార్యనిర్వహణాధికారి భాస్కరరావుకు వితరణగా అందించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన యాదగిరి గుట్టకు వచ్చే దివ్యాంగులు, వృద్ధులు, నడవలేని వారికి మరింత సులభంగా స్వామివారి దర్శనభాగ్యం కల్పించేందుకు వీల్ చైర్లను అందించినట్లు టీపీసీసీ ఉపాధ్యక్షుడు నాగులూరి సాయిబాబా తెలిపారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు సాయిబాబా, పద్మజారేఖ, నరేష్ కుమార్ దంపతులను ఆలయ ఈ.ఓ. శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఈ.ఓ. రమేష్, ఆలయ ప్రతినిధులు, అర్చకులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సృజనాత్మకతను పెంచుకోవాలి




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. పి. సురేష్ బాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సృాఎజనాత్మక ఆలోచనలను పెంపొందించుకోవాలని, మంచి ఆలోచనలు నూతన ఆవిష్కరణలకు తోడ్పడుతాయన్నారు. వ్యాపార దృాఎక్పథం ఉన్న ఆలోచనలు మనకు ఆదాయాన్ని కూడా సమకూరుస్తాయని ఈ యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అనే కార్యక్రమంలో ఎక్కువమంది భాగస్వాములు కావాలని సూచించారు. వైఎఫ్ ఎస్ఐ కోఆర్డినేటర్ డా. ఇ. యాదగిరి రెడ్డి, వై ఎఫ్ ఎస్ ఐ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ గురించి, ఆలోచనలను సమర్పించడం గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వి.ఇందిర, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి. నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్. శారదా దేవి, టి ఎస్ కే సి మెంటార్ నాగరాజు, వెంకట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితుడికి ఎంఎల్ఏ పరామర్శ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్.బి.నగర్ పోలీస్ స్టేషన్ వెనుక కూతవేటు దూరంలో అపార్ట్మెంట్ నిర్మాణానికి చేపట్టిన సెల్లార్ గోడ కూలి ముగ్గురు కార్మికులు మృాఎతి చెందిన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఎల్బీనగర్ లోని సితార్ హోటల్ వెనుక ప్రాంతంలో సెల్లార్ తవ్వకాలు చేపడుతున్నారు. ఇతర జిల్లాలకు చెందిన కూలీలు పనులు చేస్తుండగా సెల్లార్ గోడ కూలింది. భారీస్థాయిలో మట్టి గడ్డలు మీద పడడంతో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృాఎతిచెందగా, మరికొందరు తీవ్ర గాయాలతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎల్.బి.నగర్ ఎంఎల్ఏ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకున్నారు. అనంతరం కామినేని హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న భిక్షపతి అనే వ్యక్తిని పరామర్శించారు. సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ మృాఎతి చెందిన వారికి రూ.25 లక్షలు, హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జీ.హెచ్.ఎం.సీ.అధికారులు కూడా ఇట్టి యాజమాన్యం మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెల్లర్ వ్యవహారంలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా పనులు చేస్తున్న కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారని అధికారులపై మండిపడ్డారు. ఎంఎల్ఏ వెంట మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి తదితరులున్నారు.

# వేర్వేరు చోట్ల ఇద్దరు వ్యక్తుల అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: వేరు వేరు చోట్ల ఇద్దరు వ్యక్తులు అదృాఎష్టమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మునగనూరు పరిధిలోని టెలిఫోన్ కాలనీ కి చెందిన మేడారం శ్రీనివాస్ (29) ఈనెల 3వ తేదీన ఇంట్లో గొడవ పెట్టుకుని, తర్వాత రోజు ఉదయం బయటకు వెళ్లాడు. కుటుంబ సభ్యులకు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ రావడంతో స్నేహితులు, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో తండ్రి మదనాచారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరో ఘటనలో శుశంకర్ రంజిత్ రామ్ అనే వ్యక్తి ఇర్పో ఫిరంగి దూర్వ అనే వ్యక్తి కోహెడ నారాయణ కాలేజీ వద్ద చిట్టిబలిజ రామచంద్రం వద్ద సెంట్రింగ్ పనికోసం వెళ్లాడు. ఆతర్వాత ఇర్పో ఫిరంగి దుర్వ కనిపించడం లేదు. దీంతో తండ్రి చిట్టిబలిజ రామచంద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



# ప్రజావాణి ద్వారా రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చు

## -కాంగ్రెస్ సనత్ నగర్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి ద్వారా అర్హులైన వారు రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చని కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.సివిల్ సప్లై అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని అమీర్ పేటలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ కుల గణన సమయంలో రేషన్ కార్డు రానివారు నిరాశ పడాల్సిన పనిలేదన్నారు.దిగువ మధ్య తరగతి వర్గం వారికి మాత్రమే రేషన్ కార్డులు మంజూరయ్యాయని పేర్కొన్నారు.అయితే అర్హులైన ఇతరులు ప్రజావాణి ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అర్హత కలిగిన వారికి తప్పకుండా రేషన్ కార్డు అందుతుందని హామీనిచ్చారు.ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.అక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నీలిమ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి


- బీసీల అభివృద్ధికి ముందడుగు పడటం అభినందనీయం
- సింగిల్ విండో ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు కల్పించాలి
- సిఎం రేవంత్ రెడ్డికి రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈమేరకు బుధవారం అసెంబ్లీ కార్యాలయంలో సిఎం రేవంత్ రెడ్డిని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో పాటు మర్యాదపూర్వకంగా కలిసి బీసీ రిజర్వేషన్లపై చర్చించారు.అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ బీసీలందరికీ సమాజంలో సముచితమైన గౌరవం కల్పించాలన్న తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం అభినందనీయమని అన్నారు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బీసీల అభివృద్ధికి ముందడుగు పడిందన్నారు. కులగణన చేపట్టాలని దేశంలోని బీసీలు గల్లి నుండి ఢిల్లీ దాకా పోరాటం చేస్తున్నా ఏ ప్రభుత్వం పట్టించుకో లేదని చెప్పారు. చివరకు బీసీ ప్రధాని అని గొప్పగా చెప్పుకునే బిజెపి కూడా సమగ్ర కులగణనకు హామీ ఇచ్చి , మూడు సార్లు అదికారంలోకి వచ్చింది కానీ కుల గణన చేపట్టలేదని వెల్లడించారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయని దుస్థితిలో బిజెపి ఉందని ఎద్దేవా చేశారు.గొంతు చించుకుని అరుస్తున్న బిఆర్ఎస్ నాయకులు 2014 లో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలను ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు.బీసీ రిజర్వేషన్లు పెంచాల్సి వస్తోందని, ఆ లెక్కలు వెల్లడించకుండా బీసీలను రాజకీయంగా అణచివేశారని కెసిఆర్ పై మండిపడ్డారు. బాధ్యత గల ప్రతిపక్ష నేతగా ఉంటూ సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని కేసీఆర్ , మాజీ మంత్రులు హరీష్,కేటీఆర్ లకు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు కానీ రాహుల్ గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం



తెలంగాణలో సమగ్ర కులగణన చేపట్టడమే గాక వెల్లడించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దక్కిందన్నారు.ఇప్పటివరకు సింగిల్ విండో ఎన్నికల్లో డైరెక్టర్లకు రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వాలు సొసైటీ అధ్యక్షులకు, డీసీసీబీ చైర్మన్లకు మాత్రం కల్పించలేదని, రాబోయే సింగిల్ విండో ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.పాలమూరు బిడ్డ ఇవాళ దేశానికే ఆదర్శంగా నిలవడమే గాక, దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా చేశారని రేవంత్ ను కొనియాడారు

# 'సీఎంఆర్ఎఫ్' పేదలకు ఓ వరం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడు తున్న పేదలకు 'సీఎంఆర్ఎఫ్' ఓ వరమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి అన్నారు. వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన బ్లెస్సీనా అనారోగ్యంతో బాధపడుతుంది. స్థానిక బీఆర్ఎస్ నాయకు లు ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే , ఆమెకు మెరుగైన వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేయించి, రిఫర్ చేశారు. బాధితురాలి దరఖాస్తును పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తన సహాయనిధి ద్వారా రూ 2 లక్షలు మంజూరు చేశారు. సంబంధించిన ఎల్ ఓ సీ పత్రాన్ని బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారురాలు బంధువు అల్ఫ్రెడ్ కు అంద చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..అనారోగ్యంతో బాధపడు తున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మెరుగై న వైద్య చికిత్స పొందే అవకాశం ఉందన్నా రు. అర్హులైన పేదలు సీఎంఆర్ఎఫ్ కు దరఖా స్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షు డు తులసీ సురేష్, కార్యదర్శి బాలకృష్ణ గుప్తా, సీనియర్ నాయకులు మోనార్ భాగ్యా నంద్, బుద్ధి నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణలో నూతన స్వచ్ఛ రిక్షాలను అందించిన కార్పొరేటర్

హైదరాబాద్ మేజర్ న్యూస్ :: ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి డివిజన్ లో జిహెచ్ఎంసి చెత్త సేకరణలో నూతన స్వచ్ఛ రిక్షాలను అందిచడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మధుకర్ రెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ చెత్త సేకరణలో స్వచ్ఛ రిక్షాలు ఎంతగానో ప్రజలకు జిహెచ్ఎంసి సనిటైషర్ సిబ్బందికి ఉపయోగపడతాయని చెత్త సేకరించేందుకు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఎస్ఎస్ ఫక్రుద్దీన్, ఎస్ ఎస్ అర్జున్ నాయక్, జవాన్ కృష్ణ, రాము, రాజ్ కుమార్, గోపాల్, సత్యనారాయణ, అశోక్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## ఎమ్మెల్యే వివేకానందకు వెల్లువెత్తిన అభినందనలు



దుండిగల్ మేజర్ న్యూస్ : శాసన సభలో బిఆర్ఎస్ పార్టీ విప్ గా నియమితులైన శుభ సందర్భంగా పలువురు ప్రజా నాయకులు, అధికారు, పార్టీ కార్యకర్తలు నాయకులు ఎంతో ఉత్సాహంగా ఎమ్మెల్యే వివేకానందను అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ శాసన సభలో బిఆర్ఎస్ పార్టీ విప్ గా నియమితులైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ను బుధవారం కలిసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీ యాదవ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఈనెల 15వ తేది నుండి 18వ తేదీ వరకు మెట్కాన్ గూడా గాజులరామారంలో జరగబోయే శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను, తదితర కార్యక్రమాల ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## ఓపెన్ ల్యాండ్ టాక్స్‌ను తొలగించండి

### జోనల్ కమీషనర్‌కు వినతి పత్రం అందజేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః జి.హెచ్.ఎమ్.సి జోనల్ కమీషనర్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి డివిజన్ పరిధిలోని 118 లో ఉన్న కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ఓపెన్ ల్యాండ్ టాక్స్‌ను తొలగించే మినహాయింపు పత్రాలను జోనల్ కమీషనర్‌కు అందజేశారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో ఉన్న ఎస్‌కెడినగర్, బిఎన్‌రెడ్డినగర్ ఫేస్-1,2,3, వైదేహినగర్, శ్రీ రామ్‌నగర్ కాలనీ, సిరిపురం కాలనీ, సాగర్ కాంప్లెక్స్ కాలనీల్లో 118 జి.ఓ ద్వారా డీడ్ ఆఫ్ కన్వీనియన్స్ పొందిన వారందరికి ఓపెన్ ల్యాండ్ టాక్స్ తొలగించే ఓపెన్ ల్యాండ్ టాక్స్ మినహాయింపు పత్రాలను జోనల్ కమీషనర్‌కు అందజేయడం జరిగిందని, త్వరలోనే ఓపెన్ ల్యాండ్ టాక్స్ మినహాయింపు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కమీషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వైదే హినగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ ఫేస్ - 2 అధ్యక్షులు మహేందర్‌రెడి ఎస్‌కెడినగర్ జనరల్ సెక్రటరీ సుధాకర్‌రెడ్డి, పోచమ్మ దేవాలయం చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, పెంటారెడ్డి, శ్రీధర్‌రావు, రాంరెడ్డి, నరసింహారెడ్డి, ధన్‌రాజ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలిచిన రెండు నెలల్లోనే అక్రమ వాటర్‌లను తొలగింప చేస్తా : ఊట్ల చంద్ర రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఈ నెల 07 శుక్రవారం నాడు జరిగే ఎన్నికల్లో మరోమారు అధ్యక్షుడిగా గెలుపొందిన రెండు నెలల్లోనూ పాపిరెడ్డి నగర్ బస్తీలో కొనసాగుతున్న అక్రమ వాటర్ ప్లాంట్ ను తొలగింప చేస్తానని ఆవు దూడ గుర్తుతో అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పాపిరెడ్డి నగర్ బస్తీలోని రోడ్ నెంబర్ 12 మధ్యలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం (ఎన్నికల బహిరంగ సభ) కు బస్తి ఇంటి యజమానులు పెద్ద ఎత్తున హాజరై ముక్త కంఠంతో చంద్ర రెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ అభివృద్ధి కోసం తాను అహర్నిశలు శ్రమిస్తున్న విషయం ఇంటి యజమానులు అందరికీ తెలిసిన విషయమన్నారు. సమస్యల పరిష్కారం కోసం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అందిస్తున్న సహకారానికి బస్తి వాసుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉండే తనపై అసత్య ఆరోపణలు చేస్తూ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రత్యర్థి క్రూరమృగం విశ్వప్రయత్నం చేస్తుందన్నారు. ఇంటి యజమానులను తప్పుదోవపట్టిస్తూ ఓట్లు దండుకొని అందళమెక్కలని ప్రయత్నిస్తున్న మృగాన్ని ఓడగొట్టి బస్తి నుంచి తరిమివేసేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. దేవదేవుళ్లకు ప్రతిరూపం ప్రజల ఆరాధ్యమైన అవుదూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో మరోసారి అధ్యక్షుడిగా తనను గెలిపించాలని చంద్రారెడ్డి ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేశారు.

బస్తి లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని తండ్రి సమానంగా భావించే హన్మంత్ రెడ్డి ప్రత్యర్థులు ఇచ్చిన స్క్రిప్ట్ ను పట్టుకొని నా పై అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరం అని అన్నారు. ఇదే విషయమై నేను ఎక్కడ వసూళ్లకు పాల్పడ్డానో నిరూపించాలని హన్మంత్ రెడ్డి ని నిలదీయగా ప్రత్యర్థులు చెప్పినట్లు చేయాల్సి వచ్చిందని నన్ను క్షమించమని హన్మంత్ రెడ్డి వివరణ ఇచ్చినట్లు చంద్రారెడ్డి బస్తి వాసుల సమక్షంలో తెలిపారు.గత ఎన్నికల్లో ఓడిన ప్రత్యర్థి రాంరెడ్డి కి తమ కమిటీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ ఇతర కమిటీ సభ్యుల సలహాల మేరకు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా దొడ్ల రామ్ రెడ్డికి అవకాశం కల్పించాము అని అన్నారు. గత మూడేళ్ల కాలంలో తాను కూడా ఓ సభ్యుడిగా ఉండి తీరా ఎన్నికల సమయంలో ప్రత్యర్థుల పంచిన పోయి తనపై అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరం . అదిగాక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల గుర్తుకు సంబంధించిన విషయంలో ఒక రూమ్ లో ఆవు దూడను, పులిని ఉంచితే ఆవు దూడను తిని పులి బయటకు వస్తుందంటూ ఎగతాళి ప్రచారాలతో తన క్రూరత్వాన్ని చూపిస్తున్నారు. ఆలయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన తాను ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధిగా ప్రవర్తిస్తూ గెలవాలనే క్రూరమృగంలా ప్రయత్నం చేస్తున్నాడు. ఇలాంటి వ్యక్తులు సహకరిస్తున్న ప్రత్యర్థి ని తప్పక ఓడించాల్సిన పరిస్థితి ఇంటి యజమానులపై ఉందని చంద్రారెడ్డి స్పష్టం చేశారు.

**రామకృష్ణారెడ్డి బస్తికి ఒరగబెట్టింది ఏమీలేదు : కె.వెంకటేష్**

పాపిరెడ్డి నగర్ బస్తి కి తానే ఫౌండర్ అంటూ బస్తి వాసులను తికమక పెట్టె రామకృష్ణ రెడ్డి బస్తి కి ఒరగబెట్టింది ఏమిలేదని స్థానిక నేత కె.వెంకటేష్ పేర్కొన్నారు. ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా నిర్వహించిన బహిరంగ సమాశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చంద్రారెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఒకరినొకరు కొట్టుకున్న అభ్యర్థులందరూ ఏకమై బస్తీని అభివృద్ధి పథంలో నడిపే నాయకుడు చంద్రారెడ్డి ని ఓడించేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారన్నారు. 07న జరిగే ఎన్నికల్లో ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అధ్యక్షుడిగా చంద్ర రెడ్డిని మరోమారు గెలిపించాలని వెంకటేష్ ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేశారు.

**బస్తి అభివృద్ధి కి చంద్రారెడ్డి చేస్తున్న సేవలు ఎనలేనివి..సీనియర్ నేత శ్రీనివాస్ రెడ్డి**

పాపిరెడ్డి నగర్ బస్తి లోని ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు తెలుసుకొని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్న చంద్రారెడ్డి సేవలు ఎనలేని వని పాపిరెడ్డి నగర్ బస్తీకి చెందిన సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. బస్తీలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బస్తీని ఎంతగానో అభివృద్ధి పరిచిన ఘనత చంద్రారెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. మరోమారు చంద్రారెడ్డి ని అధ్యక్షులుగా గెలిపించుకోవాలని ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేశారు. ఆలోచనతో పనిచేసే నాయకులు కావాలి కానీ, ఆవేశపరులు మనకు అవసరం లేదన్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ బస్తివాసులు అందుబాటులో ఉంటూ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్లే చంద్ర రెడ్డి నాయకత్వంలోనే బస్తి వాసులందరూ నడవాలి అనుకుంటున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ 07 న జరిగే ఎన్నికల్లో ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి చంద్రారెడ్డిని మరోమారు అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఇంటి యజమానుల పైనే ఉందని ఆయన స్పష్టం చేశారు.

**బస్తి సమస్యల పరిష్కారమే చంద్రారెడ్డి ధ్యేయం సీనియర్ మహిళా నాయకురాలు శ్రీలత**

బస్తీలోని ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులకు తెలియపరచి పరిష్కరించడమే చంద్రారెడ్డి ఏకైక లక్ష్యమని బస్తీకి చెందిన సీనియర్ మహిళా నాయకురాలు శ్రీలత తెలిపారు. ఆత్మీయ సమావేశానికి హాజరైన ఆమె మాట్లాడుతూ బస్తీ సమస్యలను చంద్రారెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగానే తక్షణమే పరిష్కరించే చంద్రారెడ్డి నాయకత్వంలోని మహిళలందరూ నడుస్తామని స్పష్టం చేశారు ఏడున్న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి చంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు ఫోటోలకు ఫోజులు ఇచ్చే నాయకుల ను మట్టి కల్పించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీలత పేర్కొన్నారు.

**ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి సీనియర్ నాయకుడు మారెళ్ల శ్రీనివాస్**

ఈ నెల 7 శుక్రవారం నాడు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాపిరెడ్డి నగర్ బస్తీలోని రోడ్ నెంబర్ 9 శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించే సంక్షేమ సంఘం ఎన్నికల్లో ఇంటి యజమానులు అందరూ తప్పక తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బస్తీకి చెందిన సీనియర్ నాయకుడు మారెళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు .అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే చంద్రారెడ్డిని ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అధ్యక్షుడిగా మారో మారు గెలిపించుకోవాల్సిన అవసరం ఇంటి యజమానుల పైనే ఉందని ఆయన పేర్కొన్నారు. ఓటు వేసేందుకు వచ్చి ఇంటి యజమానులు స్టీరింగ్ కమిటీ ఇచ్చిన ఐడి కార్డుతో పాటుగా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డును తప్పక తమ వెంట తీసుకుని వచ్చి ఓటు వేయాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.


# కార్మికుల కష్టసుఖాల్లో తోడుండే వ్యక్తి రవిసింగ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కార్మికులకు ఏ కష్టం వచ్చిన నేనున్నానంటూ ఆదుకునే వ్యక్తి, కార్మికులు కష్టాల్లో ఉన్నారంటే ముందుగా గుర్తుకు వచ్చే వ్యక్తి, వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేసే వ్యక్తి బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్. కాగా బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీలో ఓ మహిళ కార్మికురాలు గత కొన్ని సంవత్సరాల నుండి పని చేస్తుంది. శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీలో పాత మేనేజ్మెంట్ వెళ్లిపోవడంతో కొత్త మేనేజ్మెంట్ రావడంతో కంపెనీలో పని చేస్తున్న మహిళా కార్మికురాలకు రావాల్సిన గత 2003, సంవత్సరం డిసెంబర్ నెల వేతనం రావాల్సి ఉండగా ఏదో రకంగా మభ్యపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తూ మహిళ కార్మికురాలను బయటకు పంపించేవారు. ఆ మహిళ బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి మహిళ కార్మికురాలికి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నారు. వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ దగ్గరికి వెళ్లి మేనేజ్మెంట్ తో మాట్లాడి మహిళ కార్మికురాలికి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, మహిళ కార్మికురాలకి గత 2003, సంవత్సరం డిసెంబర్ నెల వేతనం ఇప్పించడం జరిగింది. మహిళ కార్మికురాలు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరవున, మా కుటుంబ సభ్యుల తరవున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద క్రిష్ణకు డా. వసంత రాయలు ప్రజాపతి శుభాకాంక్షలు

**లక్ష డప్పులు - వేల గొంతులు కార్యక్రమానికి ప్రజాపతి మద్దతు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద క్రిష్ణ మాదిగ ను సామాజిక వేత్త, ఆల్ ఇండియా ప్రజాపతి కాస్ట్ పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ డా. వీరబోగ వసంత రాయలు ప్రజాపతి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక వేత్త, పోరాట యోధులు మంద క్రిష్ణకు పద్మ శ్రీ అవార్డు దక్కడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా మంద క్రిష్ణకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఫిభ్రవరి 7వ తేదీన హైదరాబాద్ నగరంలో జరుగబోయే లక్ష డప్పులు - వేల గొంతులు కార్యక్రమం విజయవంతం కావాలని, తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా డా. వసంత రాయలు ప్రజాపతి తెలిపారు. మంద క్రిష్ణకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో డా. వసంతరాయలుతో పాటు ఓబిసి కులాల ఐక్య వేదిక అధ్యక్షులు దునుకు వేలాద్రి, విధ్యార్ది నాయకులు భానోతు వినోద్ కుమార్ నాయక్ తదితరులు ఉన్నారు.

# బి.సి లపై కాంగ్రెస్ పార్టీది కపట ప్రేమ

- కరడుగట్టిన బి. సి వ్యతిరేకి రేవంత్‌రెడ్డి
- కుల గణన సర్వేలో బిసిల జనాభాను తక్కువగా చూపించారు
- గ్రామాల వారిగా బి.సి కులాల వివరాలు తెలిపాలి
- కామారెడ్డి డిక్లరేషనే హామీ ఉత్తదే
- బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ పార్టీ బిసిల పట్ల కపట ప్రేమ చూపిస్తుందని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా బిసిలకు స్తానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించలేము, రాజ్యాంగ సవరణ చేయలేము అని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ పరంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాననడం బిసిల దుదృష్టకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కామారెడ్డి డిక్టరేషన్ హామీని ప్రకటించినపుడు కాంగ్రెస్ పార్టీ నాయకులకు చట్టబద్దత కల్పించాలనే ఆలోచన తెలియకుండానే డిక్లరేషన్ హామీని ప్రకటించారన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి బీసిల పట్ల చిన్న చూపు చూస్తుందన్నారు. మంత్రి వర్గంలో బీసిలలో అధిక జనాభా ఉన్న యాదవులకు, ముదిరాజ్ సామాజికవర్గం నుంచి ఒక్క మంత్రి కూడా లేకపోవడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సర్వే వివరాలలో ప్రధానంగా బీసీ జనాభాను చాలా తక్కువగా చూపించారని అజయ్‌కుమార్ ఆరోపించారు. గ్రామాల వారిగా బీసి కులాల వివరాలను తెలపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న వారికి అవకాశం కల్పించాలని కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఉత్తదే అయిందని ఆయన పేర్కొన్నారు.

# జాతీయ టైక్వాండో విజేతలకు సత్కారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ ,: జాతీయ టేక్ వన్ తైక్వాండో పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన జమ్ము కాశ్మీర్ క్రీడాకారులను బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కోశాధికారి, ఫిలిం యాక్టర్ డాక్టర్ షేక్ రహమతుల్లా బుధవారం సత్కరించారు. హైదరాబాద్ నగరంలో జరిగిన ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. క్రీడాకారులందరిని శాలువా, మెమొంటో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. క్రీడలలో గెలువు, ఓటములు సహజమని అన్నారు. గెలిచినవారు బాధ్యతతో మరిన్ని పోటీలలో విజయం సాధించేందుకు మరింతగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

# ఆచితూచి ఖర్చుపెడుతున్న సంపాదించే మహిళలు

- విభ జ్యూయెలర్స్ వ్యవస్థాపకురాలు అనీషారెడ్డి
- నగల కొనుగోలు విషయంలో వారిది ఇదే తీరు
- ప్రతి రూపాయికీ విలువ చూస్తున్న ఉద్యోగినులు
- వింటెరా కలెక్షన్‌ను ఆవిష్కరించిన విభ జ్యూయెలర్స్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తమ కాళ్ల మీద తాము నిలబడుతూ.. ఎంతోకొంత నుంచి బాగా సంపాదించేవారి వరకు మహిళలు ఖర్చు విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారని, అదే పద్ధతి నగల కొనుగోలులో కూడా కనిపిస్తోందని విభ జ్యూయెలర్స్ వ్యవస్థాపకురాలు అనీషారెడ్డి అభిప్రాయపడ్డారు. తమ సంస్థ నుంచి కొత్తగా రూపొందించిన వింటెరా కలెక్షన్ ఆవిష్కరణ సందర్భంగా ఆమె మీడియా తో మాట్లాడారు. వింటెరా కలెక్షన్‌లో మన పాత రోజుల్లోని మామిడి పిందెలు, కాసులు.. ఇలాంటి అనేకానేక డిజైన్లు సరికొత్త మేళవింపుతో ఉంటాయని అనీష చెప్పారు. ఒకప్పుడు అంతా అత్యాధునిక డిజైన్ల వైపు మొగ్గు చూపేవారని, ఇప్పుడు మళ్లీ పాత రోజుల్లోకి వెళ్తున్నారని.. అందువల్ల నాటి డిజైన్లకు మళ్లీ ఆదరణ పెరుగుతోందని వివరించారు. అందుకే ఇప్పుడు తాము తమ దుకాణాల్లో పూర్తిగా తామే డిజైన్ చేసి, రూపొందించిన అలనాటి, నేటి డిజైన్ల మేళవింపుతో కూడిన నగలను ఆవిష్కరిస్తున్నామన్నారు. ల్యాబ్‌గ్రోన్ వజ్రాలకు ఆదరణ బాగా పెరుగుతోందని, ఇవి సాధారణ వజ్రాల కంటే మెరుగైన రూపంలో, మంచి డిజైన్లలో, కచ్చితమైన ఆకారాల్లో ఉండడం కూడా ఒక కారణమని ఆమె అన్నారు. అలాగే, పెళ్లి కుమార్తెల నగల విషయానికి వస్తే.. ఇంతకుముందు రంగురంగుల రాళ్లతో పాటు వజ్రాలు పొదిగిన డిజైన్ల వైపు మొగ్గు చూపేవారని, ఇప్పుడు పూర్తిగా వజ్రాల నగలు మాత్రమే కావాలని అడుగుతున్నారని అన్నారు. తమకు సంతోష్‌నగర్, మణికొండలలో రెండు శాఖలు ఉన్నాయని అనీషారెడ్డి చెప్పారు. తొలుత కేవలం ఒక టేబుల్‌తో మాత్రమే వ్యాపారం ప్రారంభించామని, అప్పట్లో తమ బంధువుల బొటిక్‌కు వచ్చే కస్టమర్లకు చెబితే వారు వచ్చి చూసేవారని.. అక్కడినుంచి ఇప్పుడు రెండు శాఖలు పెట్టే స్థాయికి చేరుకున్నామని అన్నారు. అలాగే.. మణికొండ శాఖను మరింతగా విస్తరిస్తున్నామని చెప్పారు. తమ వద్ద ఉండే నగలన్నింటినీ పూర్తిగా తామే డిజైన్ చేసి, తయారుచేస్తామని.. ఇప్పుడు అత్యాధునిక టెక్నాలజీ కారణంగా డిజైన్ల రూపకల్పన నుంచి నగ తయారీ వరకు అన్నింటిలోనూ నూరుశాతం కచ్చితత్వం సాధ్యమవుతోందని తెలిపారు. సాధారణ స్థాయి నగల నుంచి అత్యంత పెద్దవాటి వరకు అన్నీ తమ వద్ద అందుబాటులో ఉంటాయని.. అలాగే అన్ని వయసులు, అన్ని వర్గాలకు చెందినవారికి కూడా వారి వారి అభిరుచులకు అనుగుణంగా నగలను అందిస్తామని వివరించారు. విభ జ్యూయెలర్స్‌లోని వింటెరా కలెక్షన్‌లో బామ్మలు, అమ్మమ్మల కాలం నాటి డిజైన్లను మళ్లీ చూసుకోవచ్చని.. అవి కూడా అత్యాధునిక మేళవింపుతో ఉంటాయని తెలిపారు. సంపాదనాపరులైన మహిళల ఆలోచనలు చాలా విభిన్నంగా ఉంటాయని అనీషా రెడ్డి అన్నారు. వారు ఉద్యోగాలు చేసేవారైనా, వ్యాపారాల్లో ఉన్నవారైనా, లేదా పెద్ద పెద్ద సంస్థల అధినేతలైనా కూడా వారు ఖర్చు విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారని ఆమె చెప్పారు. సాధారణ గృహిణులు తమకు ఎంత డబ్బు అందుబాటులో ఉందో చూసుకుని దాన్ని బట్టి కొంటారని.. కానీ, సంపాదించేవారు మాత్రం తాము ఖర్చుపెట్టే ప్రతి రూపాయికీ తగిన విలువ ఉందో లేదో చూసుకుంటున్నారని అన్నారు. ఇది ఒక రకంగా మంచిదేనని, అవసరం లేనిచోట ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టకుండా.. అవసరం ఉన్నచోట ఎంతైనా పెట్టే ఆలోచనలు నేటి మహిళల్లో అవసరమని అనీష వ్యాఖ్యానించారు.

# బీసీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మహేష్ రెడ్డి, మల్లారెడ్డిలపై ఫిర్యాదు

- బిసి రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు, బిసి జాక్ నాయకుడు కోట్ల వాసుదేవ్ పటేల్
- గిరిజన సంక్షేమ సంఘం నాయకులు
- కొర్ర లాక్పతి నాయక్,బాబు రామ్ నాయక్




హైదరాబాద్, మేజర్ న్యూస్: గత కొద్ది రోజుల క్రితం,మహేష్ రెడ్డి అనే వ్యక్తి మరియు మల్లారెడ్డి అనే వ్యక్తి మార్నింగ్ న్యూస్ మరియు శనార్తి తెలంగాణ లైవ్లో 136 బీసీ కులస్తులపై అనుచితంగా, అభ్యంతరకరంగా వ్యాఖ్యలు(కామెంట్) చేసిన వీరిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్ గారు గిరిజన సంఘాల నాయకులతో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో మరియు తెలంగాణ డిజిపి గారికి ఫిర్యాదు చేయడం జరిగింది అని అన్నారు.కోట్ల వాసుదేవ్ పటేల్ మాట్లాడుతూ బీసీలపై అనుచిత వ్యాఖ్యలు (కామెంట్) సోషల్ మీడియా ద్వారా బహిరంగంగా వైరల్ అయ్యాయి అని,బీసీ వర్గాలకి చెందిన మా బీసీ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి అని మహేష్ రెడ్డి మరియు మల్లారెడ్డి వ్యాఖ్యలు(కామెంట్) కేవలం అసభ్యకరమైనవే కాకుండా, సమాజంలో వివాదాలు,చీలికలు కలిగించేలా ఉన్నాయి అని వారి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిజిపి గారిని కోరారు.కొర్ర లక్ పతి నాయక్ గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గారు మాట్లాడుతూ ఇలాంటి కామెంట్లు చేయడం చాలా బాధాకరమైన విషయమని వారి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని బీసీలు చైతన్యమయ్యారని 100కు 90 శాతం ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీలము మేము తలుచుకుంటే మీరు ఎక్కడ ఉంటారు ఆలోచించుకోవాలని వారికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావు నాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా నాగార్జున ఐ.ఐ.టి మాంటిస్సోరి ఒలింపియాడ్ స్కూల్ 13వ వార్షికోత్సవ వేడుక

- ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు
- గతేడాది పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ లోని నాగార్జున మాంటిస్సోరి ఐఐటి ఒలింపియాడ్ స్కూల్ 13వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం యం.ఈ రెడ్డి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గత ఏడాది పదవ తరగతి పరీక్షలలో జిపిఏ 10 పాయింట్లు సాధించిన 6 మంది విద్యార్ధులకు పది వేల రూపాయల బహుమానం, మెమొంటో ప్రధానం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలను తొలి ప్రాధాన్యంగా తీసుకొని విధ్యాబోధన చేస్తున్నందున ప్రతి ఏడాది పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. విద్యతో పాటు విద్యార్ధుల వ్యక్తిత్వ వికాసం, భావవ్యక్తీకరణ పెంపొందించడానికి తమ వద్యా సంస్థలలో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు తమ చిన్నారుల కోసం తగినంత సమయం కెటాయించాలని ఈ సందర్భంగా చైర్మన్ విఠల్‌రెడ్డి కోరారు. చిన్నారులను మొబైల్ ఫోన్ వంటి పరికరాలకు, జంక్ ఫుడ్‌లకు దూరంగా ఉంచాలని సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మేడ్చల్ కొంపల్లిలో నార్త్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభిస్తున్నట్లు విఠల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ జి. రజినివిఠల్‌రెడ్డి, సి.ఏ.ఓ ఏ. శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ మురళి, ఇన్‌చార్జులు, అధిక సంఖ్యలో విద్యార్ధులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



కూకట్ పల్లి మేజర్ న్యూస్; స్థానిక ఎన్నికల్లో బీసీ ఎస్సీ ఎస్టీలకు గాను 42% సీట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించిన మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ గౌడ్ గ మాజీ కౌన్సిలర్ శ్రీమతి సునీత రెడ్డి గారు, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ కల్పన ఏకాంత గౌడ్, సత్య రెడ్డి, రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ సభ్యులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన ప్రభుత్వ విద్యార్థిని



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో (ఓల్డ్) మేడ్చల్ జిల్లా బాలానగర్ మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ జరిగింది.బుధవారం జరిగిన ఈ టెస్టులో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.టెస్టులో సనత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో (ఓల్డ్) పదో తరగతి విద్యార్థిని సాయికృపాఎతి మూడో స్థానం సాధించింది.జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మార్త విద్యార్థినిని అభినందించారు.జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభను చాటి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అందుకు పాఠశాల తరపున తగిన సహకారం ఉంటుందన్నారు.సాయికృపాఎతిని అభినందించిన వారిలో ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

# సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డికి శుభాకాంక్షలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ (బిజెపి) హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన లంకల దీపక్ రెడ్డి ని, హిమాయత్ నగర్ డివిజన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం సాగర్ సొసైటీలోని చింతల రామచంద్రరెడ్డి కార్యాలయంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపి పలువురు పుష్పగుచ్చాలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో సుధాకర్, మల్లేష్, శాంతికుమార్, మనీల శాంతికుమార్, రంజిత్, మీసాల సాయి, భాను ప్రసాద్, అభిషేక్ యాదవ్, నందు, నరేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్ల ప్రజాభివృద్ధి పనులను ప్రజలకు నివేదించిన హిమాయత్ నగర్ కార్పొరేటర్ దంపతులు

- ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్ జన్మదిన వేడుకలు
- వాడవాడలా వేడుకలా జరిపిన అభిమానులు
- కదిలి వచ్చిన హిమాయత్ నగర్ డివిజన్ ప్రముఖులు
- ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తాము కార్పొరేటర్ గా గెలిచి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ అభివృాఎద్ధిపై ప్రగతి నివేదికను కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి గౌడ్, రామన్ గౌడ్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు వివరించారు. మంగళవారం సాయంత్రం హైదర్గూడా లోని ఎంఎ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ జన్మదిన వేడుకలు, కదిలి వచ్చిన డివిజన్ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆత్మీయులు ,శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరై కార్పొరేటర్ దంపతులను ఆశీర్వదించారు. అనంతరం అతిధులు, ప్రముఖులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గత నాలుగేళ్లలో జరిగిన డివిజన్ అభివృాఎద్ధిని కండ్లకు కట్టినట్టు వివరించడంతోపాటు వాటి చిత్రాలను సైతం ప్రజలకు చూపించారు. మొండి సమస్యలకు తాము పట్టుదలతో ఎమ్మెల్యే దానం నాగేందర్, ప్రభుత్వ అధికారుల అండతో పరిష్కరించామని చెప్పారు. మరింతగా డివిజన్ ను అభివృాఎద్ధి చేసేందుకు తనకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. అనంతరం సీనియర్ నాయకులు రామన్ గౌడ్ మాట్లాడుతూ.. అభిమానుల కోరికతో తన జన్మదిన వేడుకలు జరపడం సంతోషంగా ఉందన్నారు. తన వెన్నంటు నడుస్తూ తన అండగా నిలబడుతున్న డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు కృాఎతజ్ఞతలు తెలిపారు. మంగళవారం డివిజన్లోని పలు బస్తీల్లో అభిమానులు పుట్టినరోజు వేడుకలను పండగల జరిపారు. ప్రతి చోటికి కార్పొరేటర్ దంపతులను ఆహ్వానించి కేకులను కట్ చేసి వారికి తినిపించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు, నేతలు గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజా నాయకుడు రామన్ గౌడ్ తమకు అండగా నిలిచే నేత అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు, యూత్ కాంగ్రెస్ నేతలు, మహిళలు, స్నేహితులు ,శ్రేయోభిలాషులు ,ఆత్మీయులు తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ కార్యక్రమాలు ప్రారంభించిన బసవ తారకం క్యాన్సర్ హాస్పిటల్






జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఫిబ్రవరి 4 ను ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా క్యాన్యర్ వ్యాధిపై ప్రజలలో అవగాహన కలిగించడంతో పాటూ ప్రజలు, ప్రభుత్వాల దృాఎష్టిని క్యాన్సర్ పై పోరాటంపై దృాఎష్టి కేంద్రీకరించేలా చేయడం లక్ష్యం గా క్యాన్సర్ పై పోరాటంలో 25 సంవత్సరములు పూర్తి చేసుకొంటున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ పలు కార్యక్రమాలు ఫిబ్రవరి నెలంతా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా 4 ఫిబ్రవరి నుండి 28 ఫిబ్రవరి వరకూ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. అంతే గాకుండా మార్కెట్ లో 4000 రూపాయలు ప్రతి డోసు ఖరీదయ్యే హెచ్ పి వి వ్యాక్సిన్ ను కేవలం 1500 రూపాయలకే అందించాలన్న కార్యక్రమానికి హాస్పిటల్ స్వీకారం చుట్టి 4 ఫిబ్రవరి నుండి నెలాఖరు వరకూ అందించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి డోసునే కాకుండా తదుపరి డోసులను కూడా కేవలం 1500 రూపాయలకే అందిస్తారు. నిత్యం హాస్పిటల్ ను సందర్శించే క్యాన్సర్ రోగులు, వారి కుటుంభ సభ్యులకు వ్యాధిపై అవగాహన కలిపించేందుకు వీలుగా నర్సింగ్ కళాశాల విద్యార్థులు, విద్యార్థినులు ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ నెలాఖర వరకూ నిర్వహించే ఈ ప్రదర్శనలో భాగంగా క్యాన్సర్ వ్యాధిపై సందేహాలు తీర్చడమే కాకుండా వ్యాధి నివారణకు చేయాల్సిన పలు విషయాలపై అవగాహన కలిపిస్తారు. ఈ సందర్భంగా డా. కె కృాఎష్ణయ్య, సీఈఓ, మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై పోరాటంలోపేద ప్రజలకు సహాయం చేయడానికి వీలుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు పల ఇతర దాతల సహకారంతో సంస్థను ఏర్పాటు చేశారన్న విషయాన్ని గుర్తు చేశారు. అందుకే క్యాన్సర్ వ్యాధిని త్వరితగతిన గుర్తించగలిగితే పూర్తిగా నయం చేయగలమన్న విషయాన్ని గుర్తు పెట్టుకొని హాస్పిటల్ రెండు ప్రత్యేక బస్సులలో ఏర్పాటు చేసిన వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఉచితంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి ఏటా నిర్వహించే ఉచిత వ్యాధి నిర్ధారణ శిబిరంతో పాటూ ఈ సంవత్సరం మహిళలలో ఎక్కువగా కనిపించే గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్) నివారణకు ఉపయోగపడే ప్రత్యేక వ్యాక్సిన్ ను ఆడపిల్లలు, మహిళలకోసం అత్యంత తక్కువ ధరకు అంటే కేవలం 1500 లకు మాత్రే అందిస్తున్నామని ఈ సదుపాయాన్ని అందరూ ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతే గాకుండా భవిష్యత్తులో దాతలు, ప్రభుత్వం సహకారం అందిస్తే ఈ వ్యాక్సిన్ ను ఉచితంగా అందించడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా మహిళలలో ఎక్కువగా వచ్చే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ లను గుర్తించడం ఎంతో సులభమని అందుకే వీటిని స్వీయ పరీక్ష ద్వారా గుర్తించే విధానాలకు ప్రాచుర్యం కలిపించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించగలిగితే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమాలలో డా రాఘవ రావు పోలవరపు, డా. కె కృాఎష్ణయ్య, డా. టియస్ రావు, డా. రాజగోపాలన్, డా. ఫణికోటేశ్వర రావు, డా. కల్పనా రఘునాథ్ లతో పాటూ ఇతర వైద్యులు, నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, నర్సింగ్ కళాశాల విద్యార్థీ, విద్యార్థిణులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టి.ఎన్.జి.ఓస్.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు -జిల్లా కార్యదర్శిలకు ఘన సత్కారం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి .ఓస్.యూనియన్ హైదరాబాద్ జిల్లా నూతన అధ్యక్షులుగా విక్రమ్‌కుమార్,జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్‌లు నూతనంగా ఏన్నికైనందున కోఠిలోని ప్రభుత్వ ఈ.ఎన్.టి. యూనిట్ అధ్యక్షులు తూముకుంట రాజు, సభ్యులు స్రవంతి,నిహారిక తదితరులు ప్రత్యేకంగా నాంపల్లి గృహకల్పలోని జిల్లా యూనియన్ కార్యాలయానికివచ్చి నూతన జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్‌ను, జిల్లా క్యాదర్శి కురాడి శ్రీనివాస్‌లను శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలిపారు.

## నారాయణ సేవా సంస్థాన్ తరపున వికలాంగులకు ఉచితంగా కృత్రిమ పరికరం-వీల్‌చైర్ అందజేత




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః ఇసామియాబజార్‌లోని నారాయణ సేవా సంస్థాన్ కార్యాలయంలో బుధవారం నిరుపేద వికలాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవ పరికరాలు,వీల్ చైర్‌లను లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ రిథేష్ జాగిర్దార్, ఆర్.కె.జైన్, ఆల్కా చౌదరి,మహేందర్‌సింగ్ రావత్‌లు పాల్గొని వికలాంగులకు పరికరాలు,వీల్‌చైర్‌లను అందజేశారు.

## ఎన్జీఓస్ కాలనీలో 7న ఆంధ్ర సాంబమూర్తి 81వ జయంతి ఉత్సవ కార్యక్రమం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీ శుక్రవారం సాయంత్రం వనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయ ప్రాంగణంలో దర్శక విశారద ఆంధ్ర సాంబమూర్తి 81వ జయంతి ఉత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కె. లక్ష్మయ్య సభాధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా యం.ఎస్ ప్రభు, జడ్జి కృష్ణమూర్తిలు, గౌరవ అతిధులుగా ఏ. నాగగోపాల్‌రావు, పి.వి.కె సోమయాజులు హాజరవుతున్నట్లు తెలిపారు. సభా కార్యక్రమం అనంతరం భక్త చింతామణి గొప్ప ప్రభోదాత్మక సాంఘిక పద్య నాటక ప్రదర్శన ఉంటుందని మూర్తి తెలియజేశారు. కార్యక్రమం అనంతరం పెద్దలచే సత్కారం కార్యక్రమం ఉంటుందన్నారు. వేద భూమి, రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య వారల ప్రేరణతో శ్రీ గణేష్ దేవాలయం కార్యవర్గం వారి సహకారంతో జరిగే ఈ ఉత్సవ కార్యక్రమంలో భక్తులు, కళాకారులు, కాలనీల వాసులు పాల్గొని ఉత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి విజ్ఞప్తి చేశారు.

# నియోజకవర్గం అభివృద్ధి కోసమే ప్రతిక్షణం

: కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రతిక్షణం నియోజకవర్గ అభివృాఎద్ధి కోసమే కృాఎషి చేస్తున్నామని, ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందించేందుకు ఎల్లవేళలా కృాఎషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నిజాంపేట్ రాజీవ్ గృాఎహకల్పను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.

★జన్మదిన వేడుకలకు ఆహ్వానం★ కొలన్ తులసీ రెడ్డి కెటిఆర్ కాలనీ వాసులు రాజేష్ వర్మ కూతురు మెదటి జన్మదిన వేడుకలకు రావాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డిని 11 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏలూరి సత్య (నాని) శుధీర్, వర్మ, సుబ్బరాజులు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రావూరి మౌళేశ్వరరావు, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

